హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

విలేకరులు కావలెను
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ :
9866330400

www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 197 గురువారం, మార్చి 27, 2025, పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్
## అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి26:** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం మిగతా 2లో...

## తెలంగాణలో ఫ్రెండ్లీ
# పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ ఖుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,మార్చి26:** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను మిగతా 2లో...


## రేషన్‌కార్డు దారులకు
# సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి26:** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న మిగతా 2లో...

## కొత్త జిల్లాలోని అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వాలి
: సీఎం చంద్రబాబు



**అమరావతి, మార్చి26:** జిల్లాలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో అధికారులకు పూర్తి స్థాయి అధికారులు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.


మిగతా 2లో...

## భూభారతి కాదు..
# భూహారతి

- భూభారతిపై వాడీవేడి చర్చ
- ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్



**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పి కొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో...



## 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

**న్యూఢిల్లీ,మార్చి 26:** గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ..

మిగతా 2లో...

## అసెంబ్లీలో వాడీవేడిగా
# మాటల యుద్ధం
## కేటీఆర్ వర్సెస్ భట్టి



**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ మిగతా 2లో...

## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు



2



## ఉప ఎన్నికల ప్రచారంపై సిఎం ఘాటు వ్యాఖ్యలు

### బిఆర్ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సిఎం రేవంత్

### సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన

**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపు లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోనళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని.. ఉప ఎన్నికలు మిగతా 2లో...

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
- రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

వివరాలు 2లో

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతేల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన

వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూభారతి కాదు..భూహారతి

ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు.

# అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడుతున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఉప ఎన్నికల ప్రచారంపై సిఎం ఘాటు వ్యాఖ్యలు

వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ బాబు స్పష్టత ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్లో కూడా ఇలాంటి అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. జ్యుడిషియరిని విమర్శించే హక్కు పార్లమెంట్‌లో కూడా ఉంటుందని అన్నారు. మంత్రుల వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు నిరసన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతకుముందు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిరోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఎలాంటి సంప్రదాయం ఉందో అదే సంప్రదాయాన్ని మేం ఫాలో అవుతున్నాం అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. మేం ఎలాంటి పదవులు ఇవ్వడం లేదు. వాళ్ల అడుగుజాడల్లో మేం నడవడం లేదు. ప్రతి రోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉంది. తెలంగాణలో ఎలాంటి ఉప ఎన్నికలు రావు. ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు.. అభివృద్ధిపైనే ఉందని అన్నారు. ఉపఎన్నికలు రావని ఖరాఖండిగా ప్రకటించిన సీఎం, అసెంబ్లీ సభ్యులు ఎవరూ ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపఎన్నికలపై ఊహాగానాలు చేస్తున్నవారికి సమాధానం ఇస్తూ, ఇలాంటి అంశాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం మేలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీ నేతలు తమ పార్టీలోకి వచ్చినా, మళ్లీ వెనక్కి వెళ్లినా, వాటితో సంబంధం లేకుండా ఉపఎన్నికలు జరిగే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ అభివృద్ధి తన ప్రాధాన్యత అని స్పష్టం చేసిన సీఎం, ఉపఎన్నికల గురించి చర్చించేందుకు తన సమయం వృథా చేసుకోవడం లేదు అని చెప్పారు. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చిన తర్వాత తాము దానిని స్వీకరిస్తామని చెప్పారు. ఇక, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీంకోర్టుకు వెళ్లడం, త్వరలో కోర్టు తీర్పు రాబోతుందన్న వార్తలతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. వీరు రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లాల్సి వస్తుందని ఊహాగానాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్ నేతలు కొంత ఊపిరి పీల్చుకునే పరిస్థితి వచ్చింది.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.



ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది. అంటే 85 శాతం తగ్గుదల ఉంది అని ఆయన అన్నారు. కాగా, నక్సల్ హింస కేసులు 2023లో 485, 2022 : 413, 2021 : 361, 2020 : 470, 2010 : 501 నమోదయ్యాయి.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

**అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,మార్చి26:** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు.

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

**ఇద్దరు మృతి..పలువురికి గాయాలు - శిథిలాలు తొలగిస్తే.. మృతేల సంఖ్యపై స్పష్టత**

**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26:** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.నాశిరకం నిర్మాణం చేయడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని అంటున్నారు.

# కొత్త జిల్లాలోని అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వాలి : సీఎం చంద్రబాబు

ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్‌ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూ డా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అం శాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
గురువారం, మార్చి 27, 2025



### రేపు (శుక్రవారం) ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్

# కళాశాల లో రక్తదాన శిబిరం

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు**
**ఎం. సంపత్ రావు.**



**ములుగు ప్రతినిధి మార్చి 26 (పీపుల్స్ న్యూస్):**ములుగుజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్తదాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని యువత, ఉద్యో గస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.శు క్రవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథి లుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

# ఘనంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ

**పార్టీ సిద్ధాంతాలు వేరైనా, జాతి సిద్ధాంతం కోసం పని చేయాలి.**
**అచ్చునూరి కిషన్ ముదిరాజ్**
**మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు.**
**బండి రాజు ముదిరాజ్**
**మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు.**




**ములుగు ప్రతినిధి మార్చి 26 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో.... ఉగాది పర్వదిన నూతన సంవత్సరం సందర్భంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్ష , అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ విచ్చేసి మెపా వార్షిక క్యాలెండర్'ను ఆవిష్కరించారు.అనంతరం జాతినుద్దేశించి కిషన్, రాజు సంయుక్తంగా మాట్లాడుతూ మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశానుసారు ముదిరాజ్ మహానీయులను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలని, మేమెంతో ం మాకు అంత అంటూ ఐక్య నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పార్టీ సిద్ధాంతాల కంటే, జాతి సిద్ధాంతం, జాతి రిజర్వేషన్, రాజ్యాధికారం కోసం ఏకతాటిపైకి రావాలని,పార్టీలు వేరైనా ముదిరాజ్‌ల జెండా,ఎజెండా ఒకటే కావాలని పిలుపుని చ్చారు. వివిధ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులను కించపరిచే వాఖ్యలు అగ్రకులాలు చేసినచో జాతి బిడ్డలందరూ ఖండించాలని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి బిడ్డల శ్రేయస్సు'యే మెపా ధ్యేయమని, విద్యా, ఉద్యోగ, సాధికారత కోసం మెపా ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఐక్యంగా కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్, జొజ్జ సిద్దార్థ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, నూనె అశోక్ ముదిరాజ్, పల్లెబోయిన రఘు ముదిరాజ్, వెంగళ గణేష్ ముదిరాజ్, బుస్స కుమార్ ముదిరాజ్, వెంగళ రాజు కుమార్ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పసిపిల్లల చూసుకోవాలి

## ములుగు ఏపీ డి వెంకటనారాయణ




**ములుగు ప్రతినిధి మార్చి 26 (పీపుల్స్ న్యూస్) :** బుధవారం వెంకటాపూర్, నల్లగుంట ,లక్ష్మీదేవి పేట గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. అనంతరం నర్సరీలలో మొక్కల వివరాలు, తనిఖీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీలో పెట్టిన ప్రతి ఒక్క మొక్క చనిపోకుండా చూసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఎలా నడుస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నారగోని సునీత, ఈసీ జనగాం సురేష్, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు దుర్గ ప్రసాద్, దామోదర్ ,రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పోలోజు రామాచారి, జనగాం సునీత, కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్, నర్సరీ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.


# అధికలోడ్ ఇసుక లారీలు పట్టివేత



**రెవెన్యూ అధికారులు.**
**జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్.**






**ఏటూరు నాగారం ప్రతినిధి మార్చి 26(పీపుల్స్ న్యూస్) :**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అధికలోడ్ తో 2 ఇసుక లారీలు పరిమితికి మించి తరలిస్తున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమక్క పేట ఇసుక ర్యాంప్ నుండి 2 ఇసుక లారీలు అధిక లోడింగ్ తో ఉండగా చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి వద్ద తూకం వేయగా అధిక లోడింగ్ తో ఉండగా పట్టుకొని లారీలను అదుపులోకి తీసుకొని ఉన్నత అధికారులకు సమాచారం అందించి పట్టుబడిన లారీలను స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు. జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. పోలీస్ సిబ్బంది భూక్యా లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మండలంలో రోడ్ యాక్సిడెంట్స్ తగ్గింన్చేదుకు స్పెషల్ డ్రైవ్






**ములుగు ప్రతినిధి మార్చి 26( పీపుల్స్ న్యూస్):**అందులో భాగంగా ములుగు మండలం లో ఉన్న యాక్సిడెంట్ హాట్ స్పాట్ లను గుర్తించి అక్కడ యాక్సిడెంట్ లను తగ్గించేందుకు జాగర్తలు తీసుకోవడం జరిగింది.అందులో భాగంగా ములుగు మండలం జంగాలపల్లి జంక్షన్, జంగాలపల్లి పెట్రోల్ బంక్ కాశిందేవుపేట క్రాస్ రోడ్డు ల లో రోడ్డు డివైడర్ మీద ఏర్పాటు చేసిన ఐరన్ బారికేడింగ్ వల్ల డివైడర్ ల దగ్గర యు టర్న్ తీసుకునే వారికి అలాగే రోడ్డు క్రాస్ చేసే వారికి ఇతరుల వాహనాలు కనపడక యాక్సిడెంట్స్ అవుతున్నాయని గమనించి అట్టి బారికేడింగ్ ను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ యన్ హెచ్ హైవే అండ్ ఇతర ట్రాఫిక్ ఎక్కువ ఉండే రోడ్డు ల లో ఉండే అన్ని గ్రామాలలో "రోడ్డు సేఫ్టీ క్లబ్" ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి ప్రతి క్లబ్ కి ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగింది.అట్టి గ్రూప్‌లో అట్టి గ్రామానికి సంబంధిం చిన గ్రామ పోలీస్ అధికారి, ఇతర గ్రామానికి సంబంధించిన గ్రామస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, రోడ్డు కి ఇరువైపుల ఉండే షాప్ యజమానులు ఉంటారు కావున అందరూ సహకరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తీసు కునే ముందు జాగర్తలు రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించడంలో పాలుపంచు కోవాలని కోరడం జరిగింది.అలాగే ఎవరైనా యాక్సిడెంట్ అయిన విషయం చూసినట్లయితే వెంటనే అట్టి బాధితులను హాస్పిటల్‌కి తరలించి(గోల్డెన్‌అవర్)లో వారి ప్రాణాన్ని కాపాడటంలో అలాగే పోలీస్‌కి సమాచారం అందించడం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమం లో డి ఎస్ పి ములుగు, సి ఐ ములుగు ఎస్ ఐ ములుగు వారి సిబ్బంది తో హాజరయ్యారు.

# రామప్పను సందర్శించిన రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**






**ములుగు ప్రతినిధి మార్చి 26( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లో గల రామప్ప దేవాలయంను బుధవారం డిప్యుటీ కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యోగుల జే. ఏ.సి చైర్మన్ వి. లచ్చి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తహసీల్దార్ గిరి బాబు వారికి పుష్ప గుచ్ఛము అందించి స్వాగతం పలుకగా, లచ్చిరెడ్డి రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు.కాగా, రామప్ప ఆలయ పూజారులు స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలను లచ్చి రెడ్డి కి అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, శిల్ప కళా సంపద గురించి లచ్చి రెడ్డి కి వివరించారు. తదనంతరం రామప్ప చెరువు వద్ద కి చేరుకొని చెరువు లో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ మెంబెర్స్, స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయం లో ఇసుక లారీల రవాణా

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాల పల్లి మార్చి 26 (పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి జిల్లాలోని క్వారీల నుండి వివిధ పట్టణాలకు ఇసుక రవాణా చేసే లారీలు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోనే ప్రయాణించాలని జిల్లా పోలీస్ సూపరిండెంట్ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్య రాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన నిబంధనలు పాటించాలని, నిర్ణయించిన సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హెూల్డింగ్ పాయింట్స్‌లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ, కాటారం లలో రెండు చెక్పోస్ట్ లు హెూల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసినట్లు,రేగొండలో ఎంటి ( ఖాళీ ) లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు పార్కింగ్ చేసు కోవాలని, పోలీసుల తెలిపిన సమయపాలన ప్రకారం లారీ డ్రైవర్ లు నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుం డడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థ ను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు. లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు,డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ,ఓవర్ స్పీడ్,పార్కింగ్ విధానం తదితర అంశాల అంశా లపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదా ల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్‌నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు**
**దాసరి కృష్ణారెడ్డి**
**వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా ఐజేయూ**
**సభ్యత్వం ప్రారంభం**
**మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్**



**హనుమకొండ మార్చి 26 (పీపుల్స్ న్యూస్):** జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యుజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనం గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముం దుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యుజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేష న్‌లు,హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేం దుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు.భవిష్యత్తులో కూడా జర్నలి స్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టు లకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని,అర్హులైన జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు.ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడ బ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురు షోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, వరప్రసాద్, ఎంఏ.నయీం,గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత విషయంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం



**హైదరాబాద్** :హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలు ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచారం చేయబోగా అతని నుంచి తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకేసింది ఆ యువతి. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను దక్షిణ మధ్య రైల్వే తీవ్రంగా పరిగణించింది. మహిళల భద్రత విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రైళ్లలో ప్రయాణిస్తున్న మహిళలకు అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించే విధంగా రైళ్లలో పానిక్ మోడ్ బటన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఈ బటన్‌ను నొక్కిన వెంటనే ఆ సమాచారం రైల్వే పోలీసులకు చేరుతుంది. వెంటనే రైల్వే పోలీసులు తక్షణ సాయం అందించి చర్యలు తీసుకుంటారు. దీంతోపాటు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు రైళ్లలో సైతం పెట్రోలింగ్ నిర్వహించి మహిళా ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించనున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంఎంటీఎస్ రైళ్లలో భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తాజాగా సమీక్ష జరిపారు. సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైలులో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ప్రతి రైలులో ఒక రైల్వే పోలీస్ అధికారి ఉండాలని నిర్ణయించారు.మరోవైపు ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం 13 బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు.

ఇప్పటికే ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. నిందితుడి నుంచి తప్పించుకునే క్రమంలో కదులుతున్న రైలు నుంచే యువతి కిందకు దూకిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ యువతి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## అప్సర హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన అప్సర అనే మహిళ హత్య కేసులో కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. 2023లో జరిగిన అప్సర హత్య కేసులో దోషికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. పెళ్లి చేసుకోవాలని అప్సర అడగడంతో పూజారి వెంకటసాయి కృష్ణ ఆమెను దారుణంగా హత్య చేసిన విషయం విదితమే.ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం కేంద్రంగానే ఇద్దరి మధ్య ప్రేమ మొదలైంది. ఆ ప్రేమ వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో 2023 జూన్ 3న కోయంబత్తూరు వెళ్దామని అప్సరను నమ్మించాడు వెంకటసాయి కృష్ణ. విమాన టికెట్లు కొనుగోలు చేశానని చెప్పాడు. నిజమేనని నమ్మిన అప్సర.. లగేజీ సహా ప్రయాణానికి సిద్ధమైంది.అప్సర వ్యక్తిగత పనిపై కోయంబత్తూరు వెళ్తోందని.. ఆమెను శంషాబాద్ వద్ద దింపివస్తానంటూ ఆమె తల్లికి వెంకటసాయికృష్ణ చెప్పాడు. ఆరోజు రాత్రి 8.15 గంటలకు సాయికృష్ణ, అప్సర కారులో సరూర్‌నగర్ నుంచి బయల్దేరారు. రాత్రి 10 గంటలకు శంషాబాద్ మండలం రాళ్లగూడలోని ఒక హోటల్‌లో భోజనం చేశారు. రాత్రి 11 గంటలకు సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడే కొంత సేపు గడిపారు. గోశాలలోని బెల్లం దంచే రాయిని ఆమె కంటపడకుండా అతడు కారులోకి చేర్చాడు.జూన్ 4న తెల్లవారుజామున 3.50 గంటల సమయంలో గోశాల సమీపంలోని నర్కుడలో ఓ ఖాళీ వెంచర్ వద్దకు చేరారు. ఆమె నిద్రలోకి



జారుకోగానే కారు సీటు కవర్‌ను ఆమె ముఖంపై అదిమి ఊపిరాడకుండా చేశాడు. ఆ తర్వాత బెల్లం దంచే రాయితో ఆమె తల వెనుక భాగంలో పదిసార్లు బలంగా బాదాడు. దీంతో ఆమె మృతి చెందింది. మృతదేహంపై కారు కవర్ కప్పాడు. అక్కడ్నుంచి సరూర్ నగర్‌లోని తన ఇంటి చేరుకుని, అక్కడే మృతదేహం ఉన్న కారును పార్క్ చేశాడు. ఏమీ తెలియనట్లుగా తనరోజువారీ కార్యక్రమాలు చేసుకుంటున్నాడు.రెండురోజులపాటు కారులో ఉన్న అప్సర మృతదేహాన్ని కవర్‌లో చుట్టి సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలోని మ్యాన్ హోల్‌లో పడేశాడు. దుర్వాసన వస్తుందంటూ ఎల్బీనగర్ నుంచి అడ్డా రీలీలను పిలిపించి.. రెండు ట్రక్కుల మట్టిని తీసుకొచ్చి మ్యాన్ హోల్‌ను కప్పి సిమెంట్‌తో పూడ్పించాడు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన కోర్టు వెంకటసాయికృష్ణకు జీవిత ఖైదు శిక్ష తోపాటు రూ. 10 వేల జరిమానా, సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. మృతురాలి కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చెల్లించాలని కోర్టు ఆదేశించింది. కాగా, బాధితురాలు, దోషి ఇద్దరూ కూడా వివాహితులే కావడం గమనార్హం.


## సీనియర్ ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించిన బీజేపీ

**బెంగళూరు:** కొద్దికాలంగా వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రముఖంగా వినిపిస్తున్న కర్ణాటక బీజేపీ సీనియర్ నేత బసనగౌడ పాటిల్ య త్నాల్ పై ఆ పార్టీ బుధవారంనాడు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడ్డారనే కారణంగా 6 ఏళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించింది. తక్షణం ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ప్రకటిం చింది. పార్టీ పలుమార్లు హెచ్చరించినప్పటికీ వైఖరి మార్చుకోకపోవడంతో పార్టీ నుంచి ఆరేళ్ల పాటు



బహిష్కరిస్తున్నామని పేర్కొంటూ పార్టీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ అధికారికంగా బసనగౌడ పాటిల్ యత్నాల్‌కు ఒక లేఖలో తెలియజేసింది.వివాదాలకు కేరాఫ్‌బసవగౌడ పాటిల్ యత్నాల్ కొద్దికాలంగా పదేపదే వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యారావుపై ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్రపై కూడా ఆయన కయ్యానికి కాలుదువ్వారు. విజయేంద్ర అవినీతి, ఎడ్జెట్‌మెంట్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారంటూ విమర్శించారు.

## ఈ విషయాలు తెలిస్తే.. రాజకీయాలకు దండం పెట్టేస్తారు..




**హైదరాబాద్** :భారతదేశంలో పేదవాడి దగ్గరినుంచి లక్షల కోట్లు కలిగిన ధనవంతుడి వరకు అందరి జీవితాలను ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క రాజకీయాలకు మాత్రమే ఉంది. రాజకీయ నాయకులు తలుచుకుంటే.. ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు అయిపోతాయి. అందుకే సినిమాల్లో స్టార్లుగా ఎదిగి.. వందల కోట్లు సంపాదిస్తున్న వాళ్లు కూడా రాజకీయాల్లోకి వస్తూ ఉన్నారు. కేవలం సినిమా వాళ్లే కాదు.. ప్రజల్లో కొద్దిగా పాపులారిటీ ఉన్నా చాలు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు. దేశ వ్యాప్తంగా వారానికో కొత్త పార్టీ పుట్టుకు వస్తోంది. వీధికో రాజకీయ పార్టీ వెలుస్తోంది. వాటిలో కొన్ని ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తుంటే.. మరికొన్ని డిపాజిట్లు కూడా రాకుండా ఉనికిని కోల్పోతున్నాయి. మరి, ఎవరు పడితే వాళ్లు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు కదా.. కొత్త పార్టీ పెట్టడం అంత సులభమా?.. కొత్తగా పార్టీ పెట్టాలంటే ఎలాంటి నిబంధనలు పాటించాలి?.. ఎంత ఖర్చు అవుతుంది?.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..రాజకీయ పార్టీ పెట్టడానికి నిబంధనలుభారతదేశంలో ఎవరైనా సరే కొత్తగా పార్టీ పెట్టాలనుకుంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను తప్పకుండా పాటించాలి. పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ప్రాసెస్ మొత్తం జరుగుతుంది.

## అత్యాచార నేరంపై అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు సుప్రీం కీలక నిర్ణయం

**అలహాబాద్ :**మహిళ వక్షోజాలను తాకడం, పైజామా నాడా లాగడం అత్యాచార నేరం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా పెద్ద చర్చే నడుస్తుంది. దీనిపై పలువురు సీనియర్ లాయర్లు, మహిళలు ఘాటుగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో సుప్రీంకోర్టు స్పందించింది.అవును... మహిళ ఫ్యాంటు నాడా పట్టుకుని లాగడం, వక్షోజాలను తాకడం అత్యాచార నేరం కిందరు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రుల దగ్గర నుంచి, సామాన్యుల వరకూ మీడియా ముందు, సోషల్ మీడియా వేదిక స్పందిస్తున్నారు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా... దీనిపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి స్పందించారు. ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇటువంటి తీర్పులతో సమాజంలో తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళ్లే అవకాశం ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ఇందులో భాగంగా... ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా... ఆ న్యాయమూర్తి



వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది.

ఇదే సమయంలో ఆ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. అదేవిధంగా... ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.కాగా... కాగా... 2021 నవంబర్ లో ఉత్తర్ ప్రదేశ్ లోని కాస్ గంజ్ ప్రాంతానికి చెందిన 11 ఏళ్ల మైనర్ బాలిక తన తల్లితో కలిసి బంధువుల ఇంటి నుంచి గ్రామానికి నడుస్తూ వెళ్తోంది. ఈ సమయంలో అటువైపు బండిపై వస్తున్న అదే గ్రామానికి చెందిన యువకులు.. ఆమెను గ్రామంలో వదిలిపెడతామని చెప్పి బండి ఎక్కించుకున్నారు.మార్గమధ్యలో ఆమెను కిందకు దింపి.. ఆ చిన్నారి వక్షోజాలు పట్టుకుని.. కల్వర్టు కిందకు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు! ఇదే సమయంలో ఆమె పైజామా నాడాలు కట్ చేసి ఫ్యాంటు కిందకు లాగే ప్రయత్నం చేశారు! ఈ సమయంలో బాలిక హాహాకారాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. దీంతో.. ఆ యువకులు అక్కడ నుంచి పారిపోయారు.దీంతో.. విషయం తెలుసుకొన్న బాలిక తల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితులపై కేసు పెట్టారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఈ సందర్భంగా.. జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా స్పందిస్తూ... నిందితులపై మోపబడిన ఆరోపణలు, కేసు వాస్తవాలు, ఈ కేసులో అత్యాచారయత్న నేరంగా పరిగణించబడవని అన్నారు.బాలికపై అత్యాచారయత్నం చేయాలని ప్రయత్నిం చడానికి, నేరం చేయడానికి వ్యత్యాసం ఉంటుందని వివరించారు! బాధితురాలి వక్షోజాలు తాకారు, పైజామా నాడాలు కట్ చేసి, ఆమెను కల్వర్టు కిందకు లాగేందుకు ప్రయత్నించారే తప్ప.. ఆమెపై వారు అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారని చెప్పే సాక్ష్యాలు లేవని అన్నారు! దీంతో.. ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి!

## దారుణం చేయని తప్పుకు 46 ఏళ్ల జైలు శిక్ష



**జపాన్ :**జపాన్‌లో ఒక విషాదకరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇవావో హాకమాడ అనే వ్యక్తి చేయని నేరానికి ఏకంగా 46 ఏళ్ల పాటు కటకటాల వెనక గడిపాడు. చివరకు న్యాయం గెలిచి అతడు నిర్దోషిగా విడుదల కావడమే కాకుండా కోర్టు అతడికి భారీ నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది.1966లో ఇవావో హాకమాడ అనే వ్యక్తి ఒక సోయాబీన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరాడు. అదే సమయంలో ఆ ప్లాంట్ యజమాని, అతని భార్య , ఇద్దరు పిల్లలు వారి ఇంట్లోనే దారుణంగా కత్తిపోట్లకు గురై హత్య చేయబడ్డారు. ఈ కేసులో పోలీసులు హాకమాడను అనుమానించి, తప్పుడు సాక్ష్యాలను సృష్టించి అతడిని అరెస్టు చేశారు.పోలీసులు కోర్టులో సమర్పించిన తప్పుడు సాక్ష్యాల ఆధారంగా, హాకమాడను దోషిగా నిర్ధారిస్తూ మరణశిక్ష విధించారు. అయితే దాన్ని యావజ్జీవ శిక్షగా తర్వాత మార్చారు. ఆ తర్వాత అతను దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు జైలు జీవితం అనుభవించాడు. ఈ సుదీర్ఘ కాలంలో అతను తాను నిర్దోషినని మొత్తుకున్నా ఎవరూ పట్టి ంచుకోలేదు.అయితే కాలం గడిచే కొద్దీ ఈ కేసులోని లొసుగులు బయటపడటం మొదలైంది. పోలీసులు సృష్టించిన సాక్ష్యాలు నమ్మదగినవి కావని తేలింది. దీంతో హాకమాడ తరపు న్యాయవాదులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత హాకమాడ నిర్దోషి అని కోర్టు తేల్చి చెప్పింది.అన్యాయంగా 46 ఏళ్లు జైలు జీవితం అనుభవించిన హాకమాడకు న్యాయం ఆలస్యంగానైనా దక్కింది. కోర్టు అతడికి దాదాపు ?12 కోట్ల (సుమారు 1.157 బిలియన్ జపనీస్ యెన్) నష్టపరిహారం చెల్లించాలని పోలీసులను ఆదేశించింది. చేయని తప్పుకు ఇంత సుదీర్ఘ కాలం శిక్ష అనుభవించిన ఒక వ్యక్తికి ఈ పరిహారం కొంత ఊరటనిస్తుందని భావించవచ్చు.ఈ ఘటన న్యాయ వ్యవస్థలో చోటు చేసుకునే పొరపాట్లను , వాటి వల్ల ఒక వ్యక్తి జీవితం ఎలా నాశనమవుతుందో తెలియ జేస్తుంది. తప్పుడు దర్యాప్తు ,

సాక్ష్యాల వల్ల ఒక నిర్దోషి ఎన్ని సంవత్సరాలు బాధపడాల్సి వస్తుందో ఈ ఉదంతం కళ్లకు కట్టి నట్లు చూపిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉంది.

## ఇరాన్ భూగర్భ క్షిపణి నగరం వీడియోతో ఎవరికి వార్నింగ్

**అమెరికా:**ఇటీవల యెమెన్ లోని హూతీలపై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగు బాటుదారుల చర్యలను ఇరాన్ తో ముడిపెడుతూ హెచ్చరికలు జారీ చేశారు. ఇందులో భాగంగా... తదుపరి దాడులకు పాల్పడితే టెహ్రాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.దీంతో... ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడార్ అయాతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. యెమెన్ కు చెందిన హూతీలు తాము చెప్తే దాడులు చేయడం లేదని.. ఆ విషయంలో వారి కారణాలు వారికి ఉండొచ్చని.. ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం ఊరుకోమని.. టెహ్రాన్ పై ఆరోపణలు చేస్తే.. అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని హెచ్చరించారు.ఇదే సమయంలో.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ స్పందిస్తూ.. అమెరికాతో పరోక్షంగా చర్చలకు తాము సిద్ధమేనని సంకేతాలు ఇచ్చారు. ఇదే సమయంలో..



ఇరాన్ విషయంలో ప్రత్యర్థుల వైఖరిలో మార్పు రానంతవరకు ప్రత్యక్ష చర్చలకు ఛాన్స్ లేదని తేల్చి చెప్పేశారు. ఈ సమయంలో నెట్టింట ఓ వీడియో ప్రత్యక్షమైంది. ఇది ఇరాన్ భూగర్భ నగరం!అవును... ఇరాన్ తన ఆయుధ సామర్థ్యాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో క్లిప్ లో అత్యాధునిక క్షిపణులను ప్రదర్శించింది. ఇరాన్ సాయుధ బలగాల అధిపతి హొస్సేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఏరోస్పేస్ కమాండర్ అమీర్ అలీ ఈ సొరంగ మార్గంలో వాహనంపై ప్రయాణిస్తు.. ఆయుధాలను వీక్షిస్తున్న దృశ్యాలు ఉన్నాయి.ఇదే సమయంలో.. ఈ వీడియోలో ఖైబర్ షేకాన్, సెజ్జిల్స్, ఘద్రహస్, హజ్ ఖాసిమ్స్, పవేహ్ ల్యాండ్ అటాక్ క్షిపణులు ఉన్నాయి. దీనిలో అత్యంత పొడవైన సొరంగాలు, గుహలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా స్పందించిన నిపుణులు... ఒకవేళ ఏవైనా భద్రతా పరమైన ఉల్లంఘనలు జరిగితే తీవ్ర పరిణామాలను చవిచూ డాల్సి పరిస్థితి ఇక్కడ ఉందని చెబుతున్నారు.కాగా... ఇరాన్ అణుఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. రెండు నెలల గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ వీడియో బయటకు రావడం గమనార్హం.

## ఈవీఎంలనే వైసీపీ ఇప్పటికీ నమ్ముకుంటోందా




**అనంతపురం:**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల వల్ల మాల్ ప్రాక్టీసింగ్ కి ఆస్కారం ఎంత మేరకు ఉంది అన్నది ఒక చర్చ. ఆ సంగతి పక్కన పెడితే గత రెండు దశాబ్దాలకు పైగా ఈవీఎంలతోనే దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజల ఆలోచనలనకు అనుగుణంగా తీర్పులు వస్తున్నాయి.అవినీతి స్కాములు పెద్ద ఎత్తున జరిగాయని కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ వన్ టూ సర్కారు మీద విపరీతమైన ఆగ్రహంగా 2014లో బీజేపీకి జనాలు పట్టం కట్టారు. అలాగే దేశంలో చాలా చోట్ల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మనోభావాలకు అనుగుణంగానే ఫలితాలు ప్రతిబింబించాయని అంతా అనుకున్నారు.ఇక 2019లో చంద్రబాబు ఓటమి తరువాత ఈవీఎంలని మొదట నింద వేసినా తాజాగా నిండు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఆనాటికి ఓటమికి తానే కారణం అని చెప్పుకున్నారు. దాని కంటే ముందు ఈవీఎంలను బయటకు అన్నా పార్టీలో లోపాలను కూడా గుర్తించి సరిచేసుకున్నారు. పొత్తులను గట్టిగా చేసుకున్నారు.వ్యతిరేక వర్గాలను అనుకూలం చేసుకున్నారు. పార్టీని గాడిలో పెట్టుకున్నారు. ఇవన్నీ చేయకపోతే 2024లో టీడీపీకి విజయం దక్కేదా అన్న చర్చ ఉంది. అంటే ఓటమి నుంచి గుణపాఠాలు ఏ పార్టీకైనా అవరం అన్నదే ఈ పరిణామాలు తెలియచేస్తున్నాయి.అలాంటిది వైసీపీ మాత్రం ఈవీఎంలనే ఇంకా నమ్ముకుని కూర్చుంది అని అంటున్నారు. తమ అయిదేళ్ళ పాలన మీద జనాలకు ఎక్కడ వ్యతిరేకత ఉందో ఏ వర్గాలు తమకు దూరం అయ్యాయో అన్న గ్రహింపు దాని మీద ఆత్మ విమర్శతో పాటు సరైన సమీక్ష చేయకుండా ఈవీఎంల మీద నెపం పెట్టి ఎంత కాలం గడుపుతారు అన్న చర్చ వస్తోంది.ఇదంతా ఎందుకు అంటే అనంతపురం జిల్లాలోని రాప్తాడుకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన చూస్తే ఈవీఎంల వల్లనే తాను ఓడాను అని గాఢంగా నమ్ముతున్నట్లుగా ఉందని అంటున్నారు.నిజానికి చూస్తే ఏపీలో ఎన్నికలు అన్నవి పూర్తి అయి ఏకంగా పదకొండు నెలలకు దగ్గర పడుతోంది. మరో నెల గడిస్తే ఏడాది అవుతుంది. మరి ఇప్పటికీ ఈవీఎంలదే తప్పు తప్ప మాది కాదన్నట్లుగా వైసీపీ నేతల తీరు వైఖరి ఉందని అంటున్నారు. దీని వల్ల వైసీపీ ఆత్మ విమర్శ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది అని అంటున్నారు.ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు కాబట్టే తాము ఓటమి చెందము తప్పించి తమ తప్పు లేదని వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని అంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గం గెలవడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన మీడియా ముందు నమ్మకంగా చెబుతున్నారు.పరిటాల సునీత 2024 ఎన్నికల్లో విజేత కావడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన అంటున్నారు. ఆమె ఈవీంలను నమ్ముకోబట్టే సామాన్యులకు విలువ ఇవ్వదని హాట్ కామెంట్స్ చేశారు. అలా ఈవీఎంలపై ఆమెకున్న విశ్వాసాన్ని కాపాడుతుందని సెటైర్లు పేల్చారు. ఇక సునీతకు ఈవీఎంలను కొనడానికి తగినంత డబ్బు ఉన్నందున ఆమె ప్రజలతో ఉండాల్సిన అవసరం లేదని ఆలోచిస్తున్నారని ప్రకాష్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు.

మరి ఏపీ ప్రజలు 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు కేవలం ఈవీఎంల మహిమేనా అదే వైసీపీ నేతల నమ్మకమా అన్న చర్చ అయితే వస్తోంది. వైసీపీని జనాలు ఓడించడం వెనక ఈవీఎంలే తప్ప జనాల వ్యతిరేకత వారి అభిప్రాయాలు ఎక్కడా లేవని ఈ రోజుకీ వైసీపీ నమ్ముతోందా అన్నది కూడా అంతా ఆలోచి స్తున్నారు.అయితే ఇప్పటికే పుణ్య కాలం గడచిపోతోంది. ఇక ఈవీఎంలపై నిందలు వేయడం కూడా వారికి వైసీపీకి మేలు చేయదని అంటున్నారు. మరో వైపు చూస్తే 2019లో వైసీపీ విజయానికి కూడా ఈవీఎంలే కారణమా అని టీడీపీ మద్దతు దారులు రివర్స్ లో విమర్శలు చేస్తున్నారు.ఇక రాప్తాడుతో పరిటాల ఫ్యామిలీకి చాలా అనుబంధం ఉందని గతంలో కూడా ఆమె గెలిచారు అన్నది మరచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఈవీఎంలదే తప్పు అని చెప్పుకుంటూ పోతే వైసీపీకే నష్టం తప్ప మరేమీ కాదని అంటున్నారు అంతా.

# వంగవీటి రాధా సొంత పార్టీ త్వరలో

**విజయవాడ :**వంగవీటి ఈ పేరులోనే వైబ్రేషన్ ఉంది. వంగవీటి అన్న నాలుగు అక్షరాలు ఒక బలమైన సామాజిక వర్గానికి మంత్రాక్షరాలు. అంతే కాదు బడుగు బలహీన వర్గావారికి ఆరాధ్యుడిగా ఎదిగిన వంగవీటి రంగా అంటే అంతా అభిమానం చూపిస్తారు. వంగవీటి రంగా నేపథ్యం అంతా విజయవాడ చుట్టూనే తిరిగినా ఆయన పేరు ఎనభై దశకంలో ఉమ్మడి ఏపీని షేక్ చేసి పారేసింది.ఆయన ఒకే ఒకసారి అది కూడా 1985లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అయ్యారు విజయవాడ తూర్పు నుంచి ఆయన బంపర్ మెజారిటీతో ఆ రోజులలో గెలిచారు. ఆయన గెలిచినప్పుడు ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది. ఇక వంగవీటి రంగా ప్రతిపక్ష నాయకుడిగా తన రాజకీయ పోరాటాన్ని పీక్స్ కి తీసుకుని వెళ్ళారు. అప్పటికే ఒక దశాబ్దం ముందు ఉన్న రాజకీయ సామాజిక వర్గ పరిస్థితుల నేపథ్యంలో రంగా రాజకీయ అనుసరించిన పంథా ఆయనను బడుగులకు మరింత చేరువ చేసింది.అంతే కాదు రంగా చుట్టూ ఒక బలమైన సామాజిక వర్గం తన ఆశలను అల్లుకుంది. ఈ నేపథ్యంలో ఏ నేతకూ రాని క్రేజ్ రంగాకు వచ్చింది. రంగా ఇంతా చేసి మూడున్నరేళ్ళు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ ఆయన సృష్టించిన రాజకీయ ప్రకంపనలు ఈ రోజుకీ కోస్తాను అలా తాకుతూనే ఉన్నాయి.రంగా పేరు చెప్పుకుని ఈ రోజుకీ ఎంతో మంది నేతలు ఎదిగిన తీరు అంతా గమనిస్తున్నదే. అయితే రంగా ఏకైక కుమారుడు అయిన వంగవీటి రాధాకు మాత్రం తండ్రి రాజకీయ సిరి దక్కలేదు. ఆయన తండ్రి మాదిరిగానే పేదల కోసం తపిస్తూ ఉంటారు. ఆయనకు కూడా ఎనలేని ఫాలోయింగ్ ఉంది. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉంది.అయినా రాధా రాజకీయంగా మాత్రం అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోయారు రాధాకృష్ణ తన తండ్రి మాదిరిగానే 2004లో మొదటిసారి విజయవాడ తూర్పు నుంచి గెలిచారు.



ఆనాడు ఏపీలో వైఎస్సార్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2009 నాటికి రాధా కాంగ్రెస్ లో ఉండి ఉంటే కచ్చితంగా మంత్రి అయ్యేవారు. ఆ మీదట ఆయన రాజకీయం వేరేగా ఉండేది అన్న భావన కూడా ఉంది.కానీ రాధ ప్రజారాజ్యంలో చేరిపోయారు. అలా 2009లో పోటీ చేసి ఓటమి తెచ్చుకున్నారు. పోనీ ప్రజారాజ్యంలో కొనసాగి ఉండినా ఆ తరువాత కాంగ్రెస్ లో చేరి ఏదో రకంగా రాజకీయంగా ముందుకు సాగేవారు. కానీ అలా కాకుండా వైసీపీని ఆశ్రయించారు. 2014లో వైసీపీలో చేరి పోటీ చేస్తే మరోసారి ఓటమి వరించింది.ఇక 2019లో ఆయన కోరుకున్న విజయవాడ సెంట్రల్ సీటు వైసీపీలో దక్కలేదు. దాంతో ఆయన టీడీపీలో జంప్ చేశారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారం కోల్పోయింది. దాంతో అయిదేళ్ళ పాటు రాధా విపక్షంలో ఉండాల్సి వచ్చింది.ఇక 2024 ఎన్నికల్లో రాధాకి కచ్చితంగా పోటీ చేసేందుకు చాన్స్ వస్తుందని అంతా అనుకున్నారు. ఆయన కోరిన మాదిరిగా విజయవాడ సెంట్రల్ నుంచి సీటు దక్కించుకుని గెలిచి వస్తారని అభిమానులు అయితే పెద్ద ఆశలే పెట్టుకున్నారు. కానీ చివరికి జరిగింది వేరు. రాధాకు టికెట్ ఇవ్వలేదు. అక్కడ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యేగా ఉన్న బోండా ఉమాకు టికెట్ ఇచ్చారు.ఆనాడు రంగాకు ఎమ్మెల్సీ ఇస్తామని ప్రామిస్ చేశారని ప్రచారం సాగింది. ఇక కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చి దగ్గరగా పది నెలలు కావస్తోంది. ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయితే అందులో నాలుగు టీడీపీ తీసుకుంది. ఇందులో ఏ ఒక్కటీ కూడా రాధాకు ఇవ్వలేదని అభిమానులు భావిస్తున్నారు.దాంతో వారు రగిలిపోతున్నారు. మరో వైపు చూస్తే జనసేన నుంచి ఇద్దరికి ఎమ్మెల్సీలు దక్కాయి. కాపులకు కోటా నింపాల్సి వస్తే కనుక అది జనసేన నుంచి తీసుకుంటున్నారు. గతంలో హరి ప్రసాద్, ప్రస్తుతం నాగబాబుకు ఎమ్మెల్సీలు ఆ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేశారు కాబట్టి టీడీపీ నుంచి అదే సామాజిక వర్గానికి ఇవ్వకూడదని ఏదో రూల్స్ పెట్టుకున్నట్లుగా ఉందని అంటున్నారు. దాంతో రాధా లాంటి వారికి అన్యాయం జరుగుతోంది అని అంటున్నారు.దీంతో ఇపుడు రాధా అభిమానులు అనుచరులు రగిలిపోతున్నారు. పార్టీలు మారితే రాధాకు కాకుండా ఆయా పార్టీలకే ప్రయోజనం చేకూరింది తప్ప రాధాకు ఏమీ ఉపయోగం లేదని అంటున్నారు. ఈ క్రమంలో రాధానే సొంతంగా పార్టీ పెడితే ఎలా ఉంటుంది అన్న ఆలోచన వస్తోంది.మరీ ముఖ్యంగా రాధాని పార్టీ పెట్టమని టీడీపీలోని కాపులే వత్తిడి తెస్తున్నారు అని అంటున్నారు. ఎందుకంటే జనసేనను చూసుకుని టీడీపీలోని కాపులను పక్కన పెడుతున్నారన్న భావన వారిలో నానాటికీ పెరిగిపోతోంది. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ టికెట్ల నుంచి మంత్రి పదవులు నామినేటెడ్ పదవులు ఇలా చాలా వాటి విషయంలో టీడీపీలోని కాపులకు తీరని అన్యయాం జరుగుతోంది అని అంటున్నారు.దాంతో సొంతంగా రాధావే పార్టీ పెడితే ఎలా ఉంటుంది అని సీరియస్ గానే ఆలోచిస్తున్నారుట. ఏపీలో కాపులకు ఆరాధ్య దైవం వంగవీటి రంగా. ఆయన కుమారుడు పార్టీ పెడితే దాని ప్రభావం కచ్చితంగా ఉంటుందని అంటున్నారు.రాధా పార్టీ నిలుస్తారు అని అంటున్నారు.

# అమెరికాలో మరో 'జయ్'కేతనం.. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్



**అమెరికా:**అక్షరాలా అరకోటి.. అమెరికాలో భారత సంతతి జనాభా ఇది. వీరేకాక భారతీయ మూలాలున్న వారు లెక్కలేనంత మంది.. వీరిలో ఉన్నత హోదాల్లో ఉన్నవారూ చాలమంది.. అగ్ర రాజ్యం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ నుంచి ప్రసిద్ధ వ్యోమగామి సునీతా విలియమ్స్ వరకు.. భారతీయులు రాణించని రంగం అంటూ అమెరికాలో లేదు. టెక్ ప్రపంచాన్ని శాసించే గూగుల్ అధిపతి సుందర్ పిచయ్.. ట్రంప్ చేపట్టిన అధికార వ్యవస్థ ప్రక్షాళన డోజ్ లో వివేక్ రామస్వామి వరకు.. అగ్రరాజ్యంలో భారతీయుల హవా మామూలుగా లేదు.తాజాగా అమెరికాలో భారత సంతతి వ్యక్తి మరో ఉన్నత పదవి పొందారు. అగ్రరాజ్యంలో బాగా డిమాండ్ ఉండేది హెల్త్ కేర్ రంగం. ఇప్పుడు భారత మూలాలున్న జయ్ భట్టాచార్యకు ఈ రంగంలో ఉన్నత పదవి దక్కింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్‌గా భట్టాచార్య ఎన్నికైనట్లు యూఎస్ సెనెట్ ధ్రువీకరించింది.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్)కు తదుపరి డైరెక్టర్ గా జయ్ భట్టాచార్య వ్యవహరించనున్నారు. ఇది వైద్య పరిశోధనలను పర్యవేక్షించే సంస్థ. ఇప్పటికే నవంబరులోనే ట్రంప్ ప్రకటన చేశారు.

ట్రంప్ ప్రకటనపై భట్టాచార్య స్పందించారు. తనను తదుపరి ఎన్ఐహెచ్ డైరెక్టర్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికన్ శాస్త్రీయ సంస్థలను సంస్కరించి దేశాన్ని మళ్లీ ఆరోగ్యంగా మారుస్తామని ప్రకటించారు.భట్టాచార్య 1968లో కోల్ కతాలో జన్మించారు. 1997లో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో డాక్టరేట్ పొందారు. మూడేళ్ల తర్వాత అక్కడే ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ అందుకున్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో హెల్త్ పాలసీ ప్రొఫెసర్, నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ రీసెర్చ్ లో రీసెర్చ్ అసోసియేట్ గా విధులు నిర్వహించారు.అమెరికాను కుదిపేసిన కొవిడ్ సమయంలో అప్పటి బైడెన్ ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా విమర్శలు చేశారు. ఇద్దరు విద్యావేత్తలతో కలిసి గ్రేట్ బారింగ్టన్ డిక్లరేషన్ ను ప్రచురించారు.ట్రంప్ ప్రభుత్వంలో 71 ఏళ్ల రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్.. ఆరోగ్య మంత్రిగా ఉన్నారు. ఈయన మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ వారసుడు. కొవిడ్ వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన రాబర్ట్ తో కలిసి జయ్ భట్టాచార్య పనిచేయాల్సి ఉంటుంది.

# తలసరి ఆదాయంలో ఆసక్తికర విషయాలు

**శ్రీకాకుళం:**ఏపీలో జిల్లాల్లో తలసరి ఆదాయం, స్థూల ఉత్పత్తిలో వృద్ధి కనిపిస్తుంది! అమరావతిలో జరిగిన కలెక్టర్ల తొలిరోజు సదస్సులో జిల్లాల ప్రగతి గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏయే జిల్లాలో తలసరి ఆదాయం ఎలా ఉందనే విషయాలు వెల్లడించింది. ఇందులో ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి.అవును... ఆంధ్రప్రదేశ్ లో మూడవ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో తలసరి ఆదాయ వివరాలతో పాటు.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను వెల్లడించారు.ఈ సందర్భంగా... తలసరి ఆదాయంలో రూ.1,59,620తో శ్రీకాకుళం జిల్లా లాస్ట్ ప్లేస్ లో నిలిచింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే అభివృద్ధి



కనిపిస్తున్నప్పటికీ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చివరి ప్లేస్ లో నిలిచింది. ఇక ఏపీ ఆర్థిక రాజధానిగా చెప్పే విశాఖపట్నం మాత్రం ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. ఇందులో భాగంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో విశాఖలో తలసరి ఆదాయాలు వరుసగా... రూ.4,02,798.. రూ.4,86,238.. రూ.5,32,893 గా ఉంది. దీంతో... ఈ 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఏపీలో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది.ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లోనూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పోలిస్తే.. అనంతపురం జిల్లా అధిక తలసరి ఆదాయం కలిగి ఉండటం! వాస్తవానికి అనంతపురం జిల్లాను కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణిస్తారు.

మరోపక్క కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని చాలామంది భావిస్తారు. అయితే... జిల్లాల తలసరి ఆదాయంలో అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా.. వృద్ధి సాధించిందని చెబుతున్నారు. దీంతో... తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాల్లోని ఉత్తమ విధానలను, వెనుకబడిన జిల్లాలో కూడా ఆదేశించారు.

# పంజాబ్ బ్యాంక్ ను ముంచిన మెహుల్ ఛోక్సీ ఎక్కడున్నాడో తెలుసా



**పంజాబ్:**పంజాబ్ నేషనల్ బ్యాంకును 13 వేల కోట్ల రూపాయలు మోసం చేసి దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ ఎట్టకేలకు బెల్జియంలోనే ఉన్నట్లు ఆ దేశ ప్రభుత్వం ధ్రువీకరించడం భారత ప్రభుత్వానికి ఒక రకంగా ఎదురుదెబ్బే అని చెప్పాలి. ఇంతకాలం ఛోక్సీ ఎక్కడ ఉన్నాడనే దానిపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినప్పటికీ, అతన్ని భారత్‌కు రప్పించేందుకు ఇది మరింత సంక్లిష్టమైన ప్రక్రియగా మారే అవకాశం ఉంది.గతంలో ఛోక్సీ ఆంటిగ్వా - బార్బుడా పౌరసత్వం తీసుకున్నాడని వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల ఆయన బెల్జియం పౌరసత్వం కూడా పొందారని, తన భార్యతో కలిసి అక్కడే నివసిస్తున్నట్లు సమాచారం రావడంతో ఈ విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా బెల్జియం విదేశాంగ మంత్రిత్వ శాఖ స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించడంతో, ఛోక్సీ బెల్జియంలోనే ఉన్నాడనేది స్పష్టమైంది. అయితే ఆయన వ్యక్తిగత కేసులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని బెల్జియం ప్రభుత్వం తెలపడం గమనార్హం.మరోవైపు ఛోక్సీని తమకు అప్పగించాలని కోరుతూ భారత అధికారులు బెల్జియం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే కేసులో సహ నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీని లండన్ నుండి రప్పించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బెల్జియంలో ఉన్న ఛోక్సీని కూడా భారత్‌కు తీసుకురావడం భారత ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారనుంది.ఇంతకుముందు ఆంటిగ్వా - బార్బుడా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ మెహుల్ ఛోక్సీ తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లారని చెప్పడం గమనార్హం. అయితే, ఆయన తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే ఛోక్సీ బెల్జియంలో ఉన్నట్లు వార్తలు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.బెల్జియం జాతీయురాలైన తన భార్య ప్రీతి ఛోక్సీ సహాయంతో 2023 నవంబరులో మెహుల్ ఛోక్సీ "ఎఫ్ రెసిడెన్సీ కార్డ్" పొందినట్లు తెలుస్తోంది. ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల మేరకు జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా నివసించవచ్చు. అయితే ఈ కార్డు పొందడానికి ఆయన తప్పుడు పత్రాలు సమర్పించారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఏమిటంటే, ఛోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు.మొత్తం మీద చూసుకుంటే మెహుల్ ఛోక్సీ బెల్జియంలో ఉన్నట్లు నిర్ధారణ కావడం భారత ప్రభుత్వానికి ఒక క్లిష్టమైన పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఒకవైపు నీరవ్ మోదీని లండన్ నుండి రప్పించే ప్రయత్నాలు కొనసాగుతుండగా, ఇప్పుడు బెల్జియంలో ఉన్న ఛోక్సీని కూడా భారత్‌కు తీవ్రంగా ప్రయత్నించాల్సి ఉంటుంది.

# సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వెళ్లే పలు రైళ్లు పొడిగింపు



**తమిళనాడు :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.దక్షిణ రైల్వే అధికారులు కూడా రంగంలోకి దిగారు. తమిళనాడులోని పలు ప్రాంతాలకు నడిపిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు. ఇదివరకే ప్రకటించిన చర్లపల్లి- కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లకు ఇవి అదనం. మొత్తం 26 ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది.ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9:50 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07230 ప్రత్యేక రైలు రెండో రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి జూన్ 23వ తేదీ వరకు ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:15 నిమిషాలకు కన్యాకుమారి నుంచి బయలుదేరే నంబర్ 07229 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 11:40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుత్తణి, కాట్పాడి, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుప్పడిరిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండగల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుధునగర్, సత్తూరు, కోవిల్‌పట్టి, తిరునెల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.ఇప్పుడు తాజాగా తమిళనాడుకు రాకపోకలు సాగిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు దక్షిణ మధ్య రైల్వే అధికారులు. నంబర్ 07191 కాచిగూడ-మధురై ఏప్రిల్ 7వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు పొడిగించారు. 07192 మధురై- కాచిగూడ ఏప్రిల్ 9 నుంచి మే 7వ తేదీ వరకు పొడిగి ంచారు.అలాగే.. 07189 నాందెడ్- ఈరోడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07190 ఈరోడ్- నాందెడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07435 కాచిగూడ- నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07436 నాగర్ కోయిల్- కాచిగూడ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07601 సికింద్రాబాద్- విల్లుపురం ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 3 నుంచి మే 1 వరకు, విల్లుపురం- సికింద్రాబాద్ ఏప్రిల్ 4 నుంచి మే 2వ తేదీ వరకు పొడిగించారు.

# తెలంగాణకు మేజర్ బూస్ట్ : చైనా ఈవీ కార్ల తయారీకి గ్రీన్ సిగ్నల్

**చైనా:** పారిశ్రామికరంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించినట్టే. చైనాకు చెందిన దిగ్గజ ఆటోమోటివ్ సంస్థ.. బీవైడీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించింది. ఆ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది.ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసే సంస్థ బీవైడీ. హైదరాబాద్ సమీపంలో వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పడానికి సన్నాహాలు మొదలు పెట్టనుంది. ఆ సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం మధ్య కొంతకాలంగా కొనసాగుతూ వస్తోన్న చర్చలు కొలిక్కి వచ్చాయి. భూ కేటాయింపులు సహా అన్ని రకాలుగా ఆ సంస్థకు రాయితీలను ఇవ్వడానికి ప్రభుత్వం సూచనప్రాయంగా నిర్ణయించింది.ఈ యూనిట్ కోసం హైదరాబాద్ పరిసరాల్లో మూడు ప్రాంతాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడింట్లో ఎక్కడ తమ ఈవీ వాహనాలు, కార్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పితే బాగుంటుందనే విషయం మీద బీవైడీ ప్రతినిధులు చర్చలు సాగిస్తోన్నారు.ఈ మూడింట్లో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్న తరువాత ప్రభుత్వంతో అధికారిక ఒప్పందం కుదుర్చుకోవాలని బీవైడీ ప్రతినిధులు భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ప్రధానంగా కనెక్టివిటీ గురించి ఆ సంస్థ యాజమాన్యం సమాలోచనలు చేస్తోంది. ఎయిర్, రోడ్, రైలు కనెక్టివిటీ సులభతరంగా ఉండాలని భావిస్తోంది.ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే- దేశంలో ఎలక్ట్రిక్ వాహన తయారీ రంగంలో అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహాలు అక్కర్లేదు. ఇది- తెలంగాణ దశ- దిశను మార్చుతుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. రాష్ట్ర పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని అంచనా వేస్తోన్నారు.బీవైడీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ హైదరాబాద్‌లో ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభించడం ఖాయమౌతుంది. దీనికి అనుబంధంగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ఉపాధి అవకాశాలు మరింత విస్తృతమౌతాయి. అటు రియల్ ఎస్టేట్ రంగానికి కూడా ఊతమిచ్చినట్టవుతుంది.ప్రస్తుతం దేశంలో ఎక్కడ కూడా బీవైడీ ఈవీ వాహనాల తయారీ యూనిట్లు లేవు. ఈ కార్లను కొనుగోలు చేయాలంటే చైనా నుంచి భారత్‌కు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దేశీయ మార్కెట్‌లో వాటిని విక్రయిస్తోంది. దిగుమతి పన్నుల వల్ల చైనాతో పోల్చుకుంటే బీవైడీ వాహనాల ధర భారత్‌లో అధికంగా ఉంటోంది.అలాంటిది- ఇక్కడే తయారీ ప్లాంట్‌ను నెలకొల్పడం వల్ల వాటి ధరలు భారీగా తగ్గుతాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తోన్నాయి. అదే సమయంలో- ఆసియా దేశాల్లో తమ వాహనాలను విక్రయించుకోవడానికి కూడా బీవైడీ సంస్థ హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకునే అవకాశాలు లేకపోలేదు.మరోవంక- అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు పోటీగా చైనా బీవైడీ కార్లు తయారవుతాయని అంటున్నారు. చైనా, యూరోపియన్ మార్కెట్‌లో టెస్లా కార్ల అమ్మకాలపై బీవైడీ ప్రభావం చూపుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 400 కిలోమీటర్ల వరకు బీవైడీ కారు ప్రయాణించగలదు. నుంచి ఎనిమిది నిమిషాలే.

# పిఠాపురంలో వర్మ మార్క్ రాజకీయం



**పిఠాపురం:**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. కూటమి లోని పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాము లుకా కొనసాగుతూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ లో వర్మ గురించి నాగబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ స్థానిక కేడర్ ఆగ్రహంతో ఉంది. కొంత కాలంగా వర్మకు పిఠాపురంలో ప్రాధాన్యత లభించికపోయినా.. పొత్తు కోసం సర్దుకుపో పోయామని చెబుతున్న ఆయన మద్దతు దారులు.. ఇప్పుడు మాత్రం రూటు మార్చారు. తాజాగా పిఠాపురంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.మారుతున్న లెక్కలుపిఠాపురంలో 2024 ఎన్నికల్లో పవన్ కోసం టీడీపీ నేత వర్మ తన సీటు త్యాగం చేసారు. కూటమి అధికారంలోకి వస్తే తొలి విడత లోనే ఎమ్మెల్సీ చేస్తామని వర్మకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. ఆ ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ పని చేసారు. తాజాగా జనసేన సభలో నాగబాబు తన సోదరుడు పవన్ గెలుపు వెనుక ఎవరైనా ఉన్నామని భావిస్తే వారి ఖర్మ అంటూ చేసిన వ్యాఖ్యలు టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పించాయి. నియోజకవర్గంలో వర్మ పైన సానుభూతి కి కారణమయ్యాయి. గత పది నెలల కాలంలో పలు సందర్భాల్లో వర్మకు తగిన ప్రాధాన్యత లేక పో యినా.. తాము పొత్తు కారణంగా సర్దుబాటు ధోరణితో వ్యవహరించామని టీడీపీ కార్యకర్తలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది.టీడీపీ వర్సస్ జనసేనతాజాగా నాగబాబు వ్యాఖ్యల తరువాత వర్మ ఎక్కడా స్పందించ లేదు. కేడర్ మాత్రం నాగబాబు వ్యాఖ్యలను తప్పు బడుతోంది. ఇక, నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఆర్ ఓ ప్లాంట్ ఓపెనింగ్ లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మధ్య ఘర్షణ జరిగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి పిలవకపోవడంతో టీడీపి కార్యకర్తల ఆగ్రహం వ్యక్తం చేసా రు. దీంతో, మధ్యలోనే కార్యక్రమం నుండి పిఠాపురం జనసేన ఇంఛార్జి మారెడ్డి శ్రీనివాస్ వెళ్లి పోయారు. తామంతా వర్మ చెప్పిన కారణంగానే జనసేనకు ఓటు వేసామని టీడీపీ కేడర్ నినాదాలు చేసారు. జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌ను అడ్డుకున్నారు. దీంతో, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది.వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవటం .. ఇటు జనసేన నేతలు వర్మకు సరైన ప్రాధాన్యత కల్పిం చకపోవటం పైన టీడీపీ శ్రేణులు గుర్రుగా ఉన్నారు. వర్మ సైలెంట్ గా తన పని తాను చేసుకొని వెళ్తున్నారు. కేడర్, స్థానిక ప్రజల్లో వర్మకు మద్దతు పెరుగుతోంది. వర్మ మాత్రం నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అన్నింటికన్నా ఇష్టమని చెబుతున్నారు.

## చంద్రబాబు ఇఫ్తార్ బాయ్ కాట్ ముస్లిం పర్సనల్ లాబోర్డు సంచలన పిలుపు

**విజయవాడ:**వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్న తరుణంలో దానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వంపైనా దాని ప్రభావం పడుతోంది. రేపు విజయవాడలో చంద్రబాబు ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న రంజాన్ ఇఫ్తార్ పార్టీతో పాటు జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పార్టీల్ని సైతం బహిష్కరించాలని ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. విజయవాడలో ఈ మేరకు ప్రకటన చేసింది.ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ ఆస్తి హక్కును కాలరాసేలా కేంద్రం తెస్తున్న బిల్లుకు చంద్రబాబు పార్టీ టీడీపీ మద్దతునివ్వడంపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు నేతలు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో లాబోర్డు నాయకులు వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 41 సవరణలు ఉండగా.. వీటిలో నామమాత్రంగా ఆరు, ఏడు సవరణలు చేసి




తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్ ఆరోపించారు. దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందుల్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.రాష్ట్రంలో అధికార కూటమి పార్టీలు కేంద్రం తెస్తున్న వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇస్తున్నందున వారు ఏర్పాటు చేస్తున్న రంజాన్ ఇఫ్తార్ విందుల్ని బాయ్ కాట్ చేసి దూరంగా ఉండాలని ముస్లింలకు పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని, అయితే వక్ఫ్ బిల్లుకు మద్దతునిస్తున్నందునే ఇఫ్తార్ విందుల బాయ్ కాట్ పిలుపు ఇస్తున్నట్లు తెలిపింది. తద్వారా తమ నిరసన తెలపబోతున్నట్లు లాబోర్డు నేతలు తెలిపారు. కాబట్టి ముస్లింలు ఎవరూ ఈ విందుల్లో పాల్గొనవద్దని కోరింది.వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ముస్లింల హక్కులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకోవాలని కూడా కోరారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మతపరమైన అంశాల్లో జోక్యంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించారు. మతపరమైన నిర్వహణ ఆయా మతాలే చూసుకుంటాయని తెలిపారు.బిల్లులో పారదర్శకత లేదని, ముస్లింల పై జరుగుతున్న కుట్ర అని వారు ఆరోపించారు. ప్రతీ మతానికి వారికి సంబంధించిన భూములను రక్షించుకునేందుకు బోర్డులు ఉన్నాయని, ముస్లింలకు మాత్రమే బోర్డు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. భవిష్యత్తులో అన్నిమతాలకు ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగుతాయని, ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ లో భారీ నిరసన చేపడతామని ప్రకటించారు.

## ఏపీలో ఫ్రీ గ్యాస్ సిలెండర్లపై సర్కార్ అలర్ట్

**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని గతేడాదే అమలు చేయడం ప్రారంభించింది. అయితే నాలుగు నెలలకోసారి ఒక్క గ్యాస్ సిలెండర్ చొప్పున ఏడాదికి మూడు సిలెండర్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. దీని ప్రకారం డిసెంబర్ లో ప్రారంభమైన ఈ పథకంలో తొలి గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకునే గడువు ఈ నెల 31 వరకే ఉంది. దీంతో ఆ లోపు బుక్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే అవకాశం మార్చి 31 వరకే ఉందని, ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహారం, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ మరోసారి కోరారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న



హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారని, వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పిం చారన్నారు.ప్రతి ఏడాది ఏప్రిల్ -జూలై (01), ఆగష్టు -నవంబర్ (01), డిసెంబర్ -మార్చి (01) మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలుగా ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం, రైస్ కార్డ్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలని తెలిపారు. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.

## ఏపీలో రేషన్ కార్డుదారులకు అలర్ట్.. ఆ పనికి మార్చి 31 లాస్ట్ డేట్

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ లోని రేషన్కా ర్డుదా రులను కూటమి ప్రభుత్వం అలర్ట్ చేస్తోంది. మార్చి 31 లోపు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయిం చుకో వాలని వెల్లడించింది. ఈ కేవైసీ పూర్తి చేయ కపోతే బియ్యం పంపిణీ నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. ఇక గతంలోనే రేషన్కా ర్డులో ఉన్న కుటుంబసభ్యులందరికి ఈ కేవైసీ



చేశారు. అయితే కొంతమంది ఈ కేవైసీ చేయించుకోకపోవడంతో వారు కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయలని ప్రభుత్వం సూచిస్తోంది.ప్రభుత్వం గత రెండు నెలలుగా ఈ కేవైసీ చేయించుకోవాలని రేషన్ కార్డు ఉన్నవారికి అవగాహన కల్పిస్తుంది. కానీ పలు ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి నిమిత్తం పక్క జిల్లాలకు, వేరే రాష్ట్రాలకు సైతం వెళ్లడంతో ఈ కేవైసీ చేయించుకోలేకపోయారు. అంతే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్నారు.

# కుక్కల తిండిని వదల్లేదా జగన్ పాలనలో వెలుగులోకి మరో కుంభకోణం

**అమరావతి:**మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మరో అవినీతి కుంభకోణం తాజాగా బయటపడింది. ఈసారి పోలీసు శాఖలో విధులు నిర్వర్తించే శిక్షణ పొందుతున్న జాగిలాలకు (కుక్కలు) పెట్టే ఆహారంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి జాగిలాల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని, అంతేకాకుండా కుక్క పిల్లల కొనుగోలులోనూ నిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం తాజాగా గుర్తించింది. ఈ నేపథ్యంలో బాధ్యులైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి అభియోగాలు నమోదు చేసింది. ఈ మేరకు హోంశాఖ ఇన్ఛార్జి ముఖ్యకార్యదర్శి జి.విజయ్కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఎచ్చెర్ల ఏపీఎస్పీ బెటాలియన్లో డీఎస్పీగా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావు, గతంలో 2012 ఫిబ్రవరి నుంచి 2023 మే 3 వరకు రాష్ట్ర స్థాయిలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూపుల్లోని డాగ్ స్క్వాడ్ విభాగానికి ఇన్ఛార్జ్గా ఉన్నారు. శిక్షణకు అనువైన జాగిలాల ఎంపిక, వాటి కొనుగోలు బాధ్యతలు ఆయన చూసేవారు. ఈ సమయంలో ఆయన నిబంధనలు పాటించకుండా 35 కుక్క పిల్లలను కొనుగోలు చేశారని తేలింది. అంతేకాకుండా, నిర్దేశిత ప్రమాణాలు లేని నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి వాటికి పెట్టేవారని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆహారంలో 8 రకాల పదార్థాలు ప్రమాణాల కంటే



చాలా తక్కువగా ఉండటంతో శిక్షణ పొందుతున్న కుక్క పిల్లల ఆరోగ్యం దెబ్బతింది.దీంతో ఆరు కుక్క పిల్లలను శిక్షణ నుంచి తప్పించి, వాటి స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చారు. అయితే, ఇలా చేయాలంటే హ్యాండ్లర్ల రిక్వెస్ట్ లెటర్, ఇన్స్ట్రక్టర్ల అభిప్రాయం, వెటర్నరీ వైద్యుల సర్టిఫికేషన్, ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఈ నిబంధనలేవీ పాటించలేదని గుర్తించారు. దీనివల్ల కొత్తగా తెచ్చిన కుక్క పిల్లలకు వ్యాక్సినేషన్, ఆహారం వంటి వాటి ఖర్చులకు అదనంగా బడ్జెట్ కేటాయించాల్సి వచ్చింది. శిక్షణ కూడా ఆలస్యమైంది. ఈ వ్యవహారం వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 జనవరి 28 నుంచి 2023 ఏప్రిల్ 24 మధ్య జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుతో పాటు అప్పట్లో ఐఎస్డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్రెడ్డిపైనా ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది.- ఆయిల్లోనూ స్వాహా పర్వం...కేవలం కుక్కల ఆహారంలోనే కాకుండా, ఐఎస్డబ్ల్యూలోని పోలీసు వాహనాలకు కొట్టే ఆయిల్ విషయంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. 2022 మే నుంచి 2023 ఏప్రిల్ మధ్య 8 వాహనాలకు 4,093 లీటర్ల పెట్రోల్ వినియోగించినట్లు రికార్డుల్లో చూపించి నిధులు డ్రా చేసుకున్నారు. అయితే ఆ సమయంలో ఆ వాహనాలు అసలు తిరగనేలేదని తేలింది. అప్పట్లో ఐఎస్డబ్ల్యూ మోటారు ట్రాన్స్పోర్ట్ విభాగంలో డీఎస్పీగా పనిచేసి ప్రస్తుతం పీటీవో డీఎస్పీగా ఉన్న డి.కోటేశ్వరరావు, ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఆర్ఎస్సైగా పనిచేస్తున్న ఎం.సతీష్కుమార్, కాకినాడ బెటాలియన్లో ఆర్ఎస్సైగా ఎం.కృష్ణను ఈ నిధుల దుర్వినియోగానికి బాధ్యులుగా ప్రభుత్వం పేర్కొంది. ఐఎస్డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి పదవీ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్రెడ్డి పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఆయన ఇద్దరు ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం అభియోగాలు మోపింది.మొత్తానికి జగన్ పాలనలో పోలీసు శాఖలో జరిగిన ఈ తాజా కుంభకోణం సంచలనమైంది. ప్రభుత్వ నిధులు ఏ స్థాయిలో దుర్వినియోగమయ్యాయో తెలియజేస్తోంది. శిక్షణ పొందుతున్న మూగజీవాల ఆహారం విషయంలోనూ కక్కుర్తి పడటం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనపై ప్రభుత్వం వేచి చూడాలి.

# విడదల రజనీని వైసీపీ మోయడం అవసరమా



**చిలకలూరిపేట :**విడదల రజనీ. టీడీపీ నుంచి జంప్ చేసి వైసీపీలోకి వచ్చిన నాయకురాలు. ఆమె చిలకలూరిపేట నుంచి 2019లో జగన్ వేవ్ లో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత ఆమెకు మంత్రి పదవి కూడా దక్కింది. దాంతో ఆమె స్టేట్ వైడ్ లీడర్ అన్న ఇంప్రెషన్ అయితే క్రియేట్ అయింది. నిజానికి విడదల రజనీకి అంత బలం ఉందా స్థాన బలం ఏ మేరకు ఉంది. ఆమె రాజకీయ పరపతి పలుకుబడి వైసీపీకి ఎంత మేరకు ప్లస్ అయ్యాయి అన్నది వైసీపీలోని వారే ఆలోచించుకోవాల్సి వస్తోంది.వైసీపీ పుట్టిన నాటి నుంచి అందులో ఉన్న వారు మర్రి రాజశేఖర్ వంటి వారు. పునాది నుంచి ఉన్న వారు ఇపుడు పార్టీని వీడిపోయారు. టీడీపీలో విడదల రజనీ ఉన్నపుడు వైసీపీ అధినాయకత్వాన్ని చాలా ఎక్కువగా విమర్శలు చేస్తూ వచ్చారు. కానీ ఆమెను చేర్చుకుని అందలాలు అందించడమే వైసీపీలో స్పెషాలిటీ అని అంటున్నారు.ఇక ఆమె ఎమ్మెల్యే అయ్యాక వైసీపీలో వర్గ పోరుకు నాంది పలికారు అని అంటారు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారు తన గెలుపునకు సహకరించిన వారిని ఆమె సైడ్ చేయడంతోనే చిలకలూరిపేట వైసీపీలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని అంటారు.ఇక ఆమె మంత్రి అయ్యాక అనుసరించిన విధానాలు దూకుడు వంటి వాటి మీద చర్చ ఉండనే ఉంది. ఆమె హయాంలో అక్రమాలు జరిగాయని టీడీపీ ప్రభుత్వం ఒక వైపు కేసులు పెడుతోంది. ఆమె హయాంలో జరిగిన అవకతవకలను ఒక్కోటీ వెలికితీస్తున్నారు. ఇక ఆమె అధికారంలో ఉన్నపుడు బాధితులం అయ్యామని అంటున్న వారికి ఇపుడు టీడీపీ అండగా ఉండటంతో ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. దాంతో ఆమె కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విడదల రజనీ మాత్రం తన మీద పెడుతున్న కేసులు అన్నీ రాజకీయ కక్షతోనే అని అంటున్నా ఆధారాలు ఉన్నాయని కూటమి పెద్దలతో పాటు అంతా అంటున్నారు.అనూహ్యంగా మంత్రిగా అవకాశం రావడంతో ఆమె రాజకీయంగా దూకుడు చేశారని అంటున్నారు. ఆమె అనుచరులు ఆమె వర్గం అంతా కూడా చిలకలూరిపేటనే కాదు మొత్తం పల్నాడు జిల్లాలోనే చక్రం తిప్పారని అంటున్నారు. ఆమె సమీప బంధువులు పీఏ కలెక్షన్ల పర్వానికి తెర తీశారు అన్న విమర్శలు ఉన్నాయి.అలాగే బదిలీలు ప్రమోషన్లలో విపరీతంగా అవినీతి ఆ రోజులలో జరిగింది అని అంటున్నారు. ఇక వైద్య ఆరోగ్య శాఖలో అడ్డగోలు నియామకాలు చేపట్టారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక స్టోన్ క్రషర్ యజమాని ఒకరిని బెదిరించి రెండు కోట్ల రూపాయలు పైగా వసూలు చేసినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారుఇవే కాదు రైతులు కొందరికి ప్రభుత్వం సొసైటీగా ఏర్పడితే ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆ సాగు భూముల మీద వైసీపీ పెద్దల కన్ను పడడంతో ఆ భూములకు రేటు ఫిక్స్ చేసి మరీ వారికి రైతుల నుంచి విక్రయించేలా చేయడంతో మాజీ మంత్రి వర్గీయుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాదు జగనన్న కాలనీల పేరిట రైతుల నుంచి భూములు తీసుకుని ప్రభుత్వం కట్టిన రేటు కంటే తక్కువ మొత్తాన్ని వారికి చెల్లించి నోట్లో మట్టి కొట్టారన్న దాని మీద వారంతా పోలీస్ స్టేషన్లకు వెళ్ళి మరీ ఫిర్యాదులు చేస్తున్నారు.ఇలా ఒకటి రెండూ కాదు అనేక వివాదాలు అనేక విషయాలలో మాజీ మంత్రి పేరు రావడం ఆమె మీద కేసులు పెడుతున్నారు. దాంతో ఆమె అరెస్ట్ తప్పదని కూడా ప్రచారం సాగుతోంది. అయితే ఇంత జరిగినా వైసీపీ విడదల రజనీని మోయాలా అన్న చర్చ కూడా సాగుతోది. ఆమె వల్ల పార్టీకి ఎంత మేరకు లాభం అన్న చర్చ కూడా చేసేవారు ఉన్నారు. బలమైన నాయకులను ఎంతో మందిని కేవలం ఆమె కోసం వదులుకోవడం ద్వారా వైసీపీ ఇప్పటికే భారీ ఎత్తున రాజకీయ మూల్యం చెల్లించింది అని అంటున్నారు.ఇపుడు ఆమెను వెనకేసుకుని వైసీపీ వస్తే కనుక ఆ తప్పులను మోయడం తప్ప వేరొకటి కాదని అంటున్నారు. ఒక విధంగా పార్టీ ఇమేజ్ ని ఫణంగా పెట్టి ఇదంతా చేయాలని అంటున్నారు. వైసీపీ అయితే ఏమి ఆలోచిస్తోందో తెలియదు కానీ పేటలో ఉన్న వైసీపీ నేతలు క్యాడర్ మాత్రం ఈ విషయంలో పార్టీ గమ్మున ఉంటే వాస్తవాలు అవే బయటకు వస్తాయని అంటున్నారుట. మొత్తానికి విడదల రజనీ ఇపుడు చిక్కుల్లో పడ్డారు.

# నాలుగు లక్షలు వర్సెస్ మూడు వేలు : సోషల్ మీడియాలో పంచ్‌లు

**అమరావతి:**మంత్రి నారా లోకేష్ .. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటారన్న పేరుంది. ఆయన ఏ విషయాన్నయినా.. ఎలాంటి మొహమాటం లేకుండా ప్రజలతో పంచుకుంటారు. ఫొటోలు, వీడియోలు, కామెంట్లు ఇలా.. అన్ని విషయాలను ప్రజలకు చేరువ చేస్తారు. ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటారు. అయితే.. ఇప్పుడు ఇదే సోషల్ మీడియా వేదికగా.. నారా లోకేష్కు కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఆయనను ప్రశ్నిస్తూ.. గత రెండు మూడు రోజులుగా కొందరు పోస్టులు పెడుతున్నారు.4 లక్షలు ఏమయ్యాయి సర్! అంటూ మెజారిటీ ప్రజల నుంచి పోస్టులు ఎదురవుతున్నాయి. కొందరు.. ఇంకెప్పుడు 4 లాక్స్ అని అంటున్నారు. దీనికి కారణం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన కీలక హామీ. ఏటా 4 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని.. వాటిని భర్తీ చేస్తామని నారా లోకేష్ చెప్పడమే. కానీ, ఇప్పటికి పది మాసాల్లోకి ప్రభుత్వం వచ్చినా.. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. ఒక్క పోస్టు కూడా



ఇవ్వలేదు. ఇది ఒకరకంగా సర్కారుకు కూడా ఇబ్బందిగానే ఉంది.మరోవైపు మెగా డీఎస్సీ ద్వారా.. భర్తీ చేయాలని అనుకున్నా 6 వేల పోస్టులు మాత్రమే ఉన్నాయి. దీనికి కూడా ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇక, ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ అవుతున్న ఉద్యోగాలు కూడా.. పదుల సంఖ్యలోనే ఉన్నాయి. అంటే.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏటా నాలుగు లక్షల చొప్పున ఉపాధి, ఉద్యోగాలు ఇచ్చేందుకు.. ప్రభుత్వానికి ఇంకా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. మొత్తం ఐదేళ్లు పూర్తయ్యే సరికి 20 లక్షల ఉద్యోగాలు, లేదా ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది.

ఇవన్నీ ఒక ఎత్తయితే.. మరో సమస్య కూడా.. సర్కారును మంత్రి నారా లోకేష్ను వెంటాడుతోంది. అదే.. నిరుద్యోగ భృతి. ఉద్యోగం లేదా ఉపాధి వచ్చే వరకు.. రాష్ట్రంలోని నిరుద్యోగులకు నెలకు రూ.3000 చొప్పున ఇస్తామని చంద్రబాబు, నారా లోకేష్ సహా పవన్ కల్యాణ్ హామీలు ఇచ్చారు.కానీ, ఇప్పటి వరకు అసలు నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారన్న లెక్కే తీయలేదు. పైగా తాజాగా ప్రకటించిన 2025-26 వార్షిక బడ్జెట్లో దీని ప్రస్తావనే చేయలేదు. దీంతో నిరుద్యోగులు.. అటు 4 లక్షలతోపాటు.. ఇటు 3వేల రూపాయల వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తుండడం ఒకింత ఇబ్బందేనని చెప్పాలి.

# జైలు గోడల మధ్య రగులుతున్న వైసీపీ నేతలు

**విజయవాడ :**విజయవాడ జైలు నుంచి కోర్టుకు వచ్చిన వల్లభనేని వంశీ అడుగులు నిశ్శబ్దంగా నిస్సహాయంగా కనిపించాయి. నిన్నటి వరకు నియోజక వర్గంలో తన మాట వేదంగా చెల్లుబాటు అయ్యేది. ముఖ్యమంత్రి జగన్తో సన్నిహితంగా ఉండేవాడు. పార్టీ కోసం, జగన్ కోసం గొంతు చించుకుని మాట్లాడిన రోజులు గుర్తొచ్చాయి. ఇప్పుడు అదే పార్టీ, వైసీపీ నేతలు తనకు బెయిల్ విషయంలో న్యాయ సహాయం చేయడం లేదని.. విడిపి ంచేలా బలమైన ప్రయత్నాలు చేయడం లేదని.. తనను పట్టించుకోవడం లేదన్న ఆవేదన, ఆక్రందన ఆయనలో వినిపిస్తోందని సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.రిమాండ్ గడువు ముగిసిన ప్రతిసారీ ఏదో ఒక ఆశ. ఈసారైనా బెయిల్ వస్తుందేమోనని ఎదురుచూడటం. కానీ, కోర్టు మళ్లీ నిరాశపరచడంతో జైల్లో ఉన్న వైసీపీ నేతల్లో సహనం నశిస్తోంది. "ఇన్ని కష్టాల్లో ఉంటే కనీసం ఒక న్యాయవాదిని కూడా పెట్టలేరా?" తన అనుచ రులతో ఆవేదనగా అన్నాడట వంశీ. ఈ మేరకు సోషల్ మీడియాలో వారి బాధ బయటకొచ్చింది.. ఒకప్పుడు తన చుట్టూ తిరిగిన నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని వంశీ బాధపడుతున్నాడట... జగన్ ఒక్కసారి వచ్చి వెళ్లారే తప్ప, ఆ తర్వాత కనీసం పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నాడట..మరోవైపు రాజమండ్రి



జైలులో ఉన్న బోరుగడ్డ అనిల్ కుమార్ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. సోషల్ మీడియాలో తన మాటలతో ప్రత్యర్థులను దుమ్మెత్తిపోసిన అనిల్ ఇప్పుడు తాను చిక్కుల్లో పడ్డాడు. కోర్టు ధిక్కరణ కేసు అతడిని మరింతగా భయపెడుతోంది. రాజమండ్రి జైలు అధికారులకు లొంగిపోవడంలో జరిగిన ఆలస్యాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. "ఇంత చేసింది ఎవరి కోసం? నా కోసమా?" అని తన సన్నిహితులతో వాపోయాడట అనిల్. బలమైన లాయర్లను ఏర్పాటు చేయమని పార్టీని వేడుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన చెందుతున్నాడట..వల్లభనేని వంశీ, అనిల్ మాత్రమే కష్టాల్లో ఉన్న ఆగ్రహం.

# ఇలాంటి కలలు పదేపదే వస్తున్నాయా.. మీ భవిష్యత్ ప్రమాదంలో ఉందని అర్థం.. తస్మాత్ జాగ్రత్త..




ప్రతి ఒక్కరికీ నిద్ర పోయే సమయంలో కలలు వస్తాయి. ఈ కలలకు మానవ జీవితానికి సంబంధం ఉందని స్వప్న శాస్త్రం పేర్కొంది. కలలు భావోద్వేగాలు. కొన్ని కలలు నిద్ర నుంచి మేల్కొన్న తర్వాత చెదిరిపోతాయి. కొన్ని రకాల కలలు తరచుగా వస్తూ.. మనసుని లోతైన గాయం చేస్తాయి. స్వప్న శాస్త్రం ప్రకారం ఒక్కో కలకి ఒక్కో అర్థం ఉంది. అదే విధంగా పర్వతాల నుంచి లేదా పైకప్పుల నుంచి కిందకు పడిపోతున్నట్లు మీరు తరచుగా కలలు కంటున్నారా? జాగ్రత్త.. భవిష్యత్ లో పెను ప్రమాదం రానుందని హెచ్చరిక అట.కలలు కనడం మన చేతుల్లో లేదు. మనం నిద్రలో ఏమి కలలు కంటామో అది మన నియంత్రణకు మించినది. మనం నిద్రపోతున్నప్పుడు వచ్చే కలలలో మెలకువ వచ్చిన తర్వాత చాలా వరకు మర్చిపోతాము. కానీ కొన్ని కలలు మన మనస్సులపై ఒక ముద్ర వేస్తాయి. పదే పదే ఒకే కల రావడం వలన ఆ కలల నుంచి బయటపడలేము. దాదాపు ఇలాంటి అనుభవం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అదే విధంగా ఎత్తైన ప్రదేశం నుంచి కింద పడుతున్నట్లు కల వచ్చినా.. పర్వతం పై నుంచి లేదా ఇంటి పైకప్పు లేదా మెట్లపై నుంచి పడటం వంటి కలలు రావడం సర్వ సాధారణం. దాదాపు మనందరికీ ఏదో ఒక సమయంలో ఇలాంటి కల వస్తూనే ఉంటుంది. ఇలాంటి కలను చూసిన వెంటనే మనం మేల్కొంటాము. అయితే ఇలాంటి కలలు ఎందుకు వస్తాయి? దాని వెనుక కారణం ఏమిటి? అన్న వివరణ స్వప్న శాస్త్రంలో ఉంది.ఇంటి పైకప్పు నుంచి లేదా ఎత్తైన భాగం నుంచి కిందకు పడిపోతున్నట్లు కలలు కనడం అంత మంచిది కాదు. ఈ రకమైన కల భవిష్యత్తులో కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ జరగనున్నాడని ముందస్తు సూచన. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఇటువంటి కల కనిపిస్తే.. ఆ ప్రభావం ఇంట్లో ఉండే ప్రతి సభ్యుడి మీద ఉంటుంది.పై నుంచి కిందకు పడిపోయినట్లు కలలు కనడం అనేక ఇతర విషయాలను కూడా సూచిస్తుంది. ఎత్తు నుంచి కిందకు పడిపోవడం ఒక ప్రమాదంగా పరిగణించబడుతుంది. కనుక ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదు. అలాంటి కలలు భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను సూచిస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండండి.నిద్రలో పర్వత శిఖరం నుంచి పడిపోతున్నారా? ఈ రకమైన కల అస్సలు మంచిది కాదు. ఇలాంటి కల భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను సూచిస్తుంది. సాధారణంగా ఈ రకమైన కల భవిష్యత్తులో ఆర్థిక సమస్యలు రానున్నయని ముందస్తు హెచ్చరిక. ఈ రకమైన కల జీవితంలో ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తుంది.మెట్లపై నుంచి పడిపోతున్నట్లు కలలు కనడం కూడా మంచిది కాదు. ఈ రకమైన కల కూడా భవిష్యత్ గురించి కొంత సూచనను ఇస్తుంది. అలాంటి కలలను పదే పదే చూడటం అంటే మీకు ఆత్మవిశ్వాసం లేదని అర్థం.అదేవిధంగా జారిపడిపోతున్నట్లు కలలు కనడం అస్సలు మంచిది కాదు. భవిష్యత్తులో మనం ప్రియమైన వ్యక్తి చేతిలో మోసానికి గురయ్యే అవకాశం ఉందని అలాంటి కలలు సూచిస్తున్నాయి. మీకు ఇలాంటి కలలను చూసినట్లయితే మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది.

# ఒక్కసారిగా ఎక్కువ నీరు తాగితే ఏమవుతుందో తెలుసా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ నీటిని సరైన పద్ధతిలో తాగకపోతే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఒక్కసారిగా ఎక్కువ నీరు తాగడం వల్ల సోడియం స్థాయులు తగ్గిపోతాయి. మరి వేసవిలో ఎంత నీరు తాగాలి..? ఏ విధంగా తాగితే మంచిది..? ఈ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.చల్లని నీరు తాగితే శరీరానికి మేలు జరుగుతుందనుకునే వారు చాలా మంది ఉంటారు. వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ ఒకేసారి ఎక్కువ నీరు తాగితే ఒంటికి ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడవచ్చు. ముఖ్యంగా ఎండలో ఉన్నాక వెంటనే లీటరు పైగా నీరు తాగడం అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది.వేసవిలో నీరు తాగే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. క్రమం తప్పకుండా తగినన్ని నీళ్లు తాగాలి కానీ.. ఒకేసారి అధికంగా తాగడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. శరీరానికి అవసరమైన నీటి మోతాదును తెలుసుకుని కొద్దికొద్దిగా తాగటం మంచిది.ఎవరికి ఎంత నీరు అవసరం:ఇంట్లో ఉండే మహిళలు, పెద్దవారు: రోజుకు 3-4 లీటర్ల వరకు తాగడం మంచిది.విద్యార్థులు, ఉద్యోగస్తులు: ఎయిర్ కండిషన్ గదుల్లో పనిచేసేవారు 2.5-3 లీటర్లు తాగాలి.బయట ఎక్కువ సమయం గడిపే వారు: కూలీలు, రైతులు 4-5 లీటర్ల వరకు తాగాలి.ఆరోగ్య సమస్యలు ఉన్నవారు: గుండె, కిడ్నీ, షుగర్ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.ఎండలో ఉండే సమయంలో ఏం చేయాలి:ఎండకు వెళ్లే ముందు కొద్దిగా నీరు తాగడం మంచిది.పని చేసే సమయంలో ఎలక్ట్రోలైట్ వాటర్, కొబ్బరి నీరు తాగడం ఆరోగ్యానికి మేలు.టైమ్‌కు నీరు తాగేందుకు అలారం పెట్టుకోవడం వల్ల మర్చిపోకుండా ఉంటారు.నీరు తాగే సరైన పద్ధతి ఏంటి.:ఒక్కసారిగా అధికంగా నీరు తాగకూడదు.గ్లాస్ ద్వారా తాగడం ఉత్తమం.గోరువెచ్చని లేదా గది ఉష్ణోగ్రత కలిగిన నీరు తాగాలి.సోడా, తీపి కూల్‌డ్రింక్స్ పక్కన పెట్టాలి.ఒకేసారి లీటరు పైగా నీరు తాగితే హైపోనాట్రీమియా అనే సమస్య వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల రక్తంలో సోడియం స్థాయులు తగ్గిపోతాయి. దీని వల్ల తలనొప్పి, బలహీనత, ఒళ్లు అదిరిపోవడం, కొన్నిసార్లు కోమాలోకి వెళ్లే పరిస్థితి కూడా ఏర్పడొచ్చు. వేసవిలో నీరు తాగే విధానం సరైన రీతిలో ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నీటి మోతాదును అంచనా వేసుకుని, శరీరానికి అవసరమైనంత మాత్రమే తాగడం ఉత్తమం.

# జుట్టు కత్తిరించుకోవడానికి నియమాలున్నాయి.. ఉత్తమమైన రోజులు.. ఏమిటో తెలుసా



హిందూ సంప్రదాయంలో జుట్టు కత్తిరించుకోవడం కేవలం సౌందర్యం కోసం మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. సోమ, బుధ, శుక్రవారాలు శుభ దినాలుగా భావిస్తారు. మంగళ, శని, ఆదివారాలు, అమావాస్య, పౌర్ణమి, సూర్యాస్తమయం తర్వాత జుట్టు కత్తిరించ కూడదు. కుటుంబ బంధా లు, ఆర్థిక స్థితి, దాంపత్య జీవితంపై ఈ నమ్మకాలు ప్రభావం చూపుతాయని విశ్వాసం.పురాణాల నమ్మకాల ప్రకారం హిందూ మతంలో పూర్వకాలం నుంచి నేటి వరకూ అనేక సంప్రదాయాలను అనుసరిస్తూ ఉన్నారు. మన తాతముత్తాల కాలం నుంచి కొన్ని పనులను చేసే విషయంలో నమ్మకాలు ఇంకా కొనసాగుతు న్నాయి. అలంటి నమ్మకమే ఒకటి జుట్టు కత్తిరించుకోవడం. అవును జుట్టు కత్తిరించుకోవడానికి కూడా కొన్ని షరతులు ఉన్నాయి. వారంలో ఏ రోజు జుట్టు కత్తిరించు కోవాలి? ఏ రోజు జుట్టు కత్తిరించకూడదు? ఈ రోజు తెలుసుకుందాం..సోమవారం, బుధ వారం, శుక్రవారం జుట్టు కత్తిరించుకోవడానికి అత్యంత పవిత్రమైన రోజులుగా చెబుతారు. అదే సమయంలో మంగళవారాలు, శనివారాలు, ఆదివారాల్లో జుట్టు కత్తిరించడం నిషేధించ బడింది.అంతేకాదు తిథుల్లో అమావాస్య, పౌర్ణమి తిథుల్లో జుట్టు కత్తిరించుకోకూడదు. ఇక ఏ రోజు అయినా సరే సూర్యాస్తమయం తర్వాత జుట్టు కత్తిరించకూడదు. ఇలా చేయడం వలన ఆ వ్యక్తి ఆరోగ్యం, శక్తి , శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నమ్ముతారు.మానసిక ప్రశాంతత, ఆరోగ్య ప్రయోజనాలు:సోమవారం చంద్రునికి సంబంధించిన రోజు అని చెబుతారు. ఈ రోజున జుట్టు కత్తిరించడం వల్ల కుటుంబ సంబంధాలు బలపడతాయని.. తద్వారా కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి గొడవలు రాకుండా ఉంటాయని నమ్ముతారు.ఆర్థిక శ్రేయస్సు.. పెరిగిన విశ్వాసం: బుధవారం రోజున జుట్టు కత్తిరించుకోవడం వల్ల వ్యక్తి ఆర్థిక శ్రేయస్సు పెరుగుతుందని అంటారు. ఈ రోజు గణేశుడికి అంకితం చేయబడిన రోజు. ఈ రోజున జుట్టు కత్తిరించు కోవడం వలన డబ్బు కొరత ఎప్పటికీ ఉండదని నమ్ముతారు.వైవాహిక జీవితం, వ్యక్తిత్వంలో మెరుగుదల:శుక్రవారం శుక్రునికి అంకితం చేయబడిన రోజు అని నమ్మకం.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం










**గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**
**ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం**
**లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి**
**ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము**
**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించాము**
**భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు**
**సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**
**ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

**ములుగు ప్రతినిధి మార్చి 26 (పీపుల్స్ న్యూస్ ):**తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలొనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు.గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం బ10,954 మంది గ్రామ పాలన అధికారులను అప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యింద న్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్ల కు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలోసొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయా లుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూ రు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగింద న్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్ కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపర మైన పదోన్నతులు, బదిలీలు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవా ల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల ను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనా లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.సమీప భవిష్యత్తులో మరి న్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు,రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం,జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్,రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో శనీశ్వరుడు వెండి పాదంతో సంచారం.. ఈ 3 రాశుల వారిపై డబ్బుల వర్షం




వేద జ్యోతిష శాస్త్రం ప్రకారం శనీశ్వరుడు త్వరలో మీన రాశిలోకి ప్రవేశించబోతున్నాడు. మార్చి 29 2025 నాడు శని మీన రాశిలోకి సంచరించటం వల్ల అన్ని రాశుల వారి జీవితం పైన ప్రభావం పడుతుంది. మీన రాశిలో కొన్ని రాశుల్లో శనీశ్వరుడు వెండి పాదాలపై నడుస్తాడు. దీని కారణంగా ఈ రాశులకు చెందిన వ్యక్తులు కెరీర్ , వ్యాపారంతో సహా ప్రతి రంగంలో ప్రయోజనాలను పొందవచ్చు. అటువంటి పరిస్థితిలో ఈ రోజు అదృష్ట రాశుల గురించి తెలుసుకుందాంహిందూ మతంలో శనీశ్వరుడిని కర్మ ప్రదాత, న్యాయ దేవుడు అని పిలుస్తారు. జ్యోతిషశాస్త్రంలో శనీశ్వరుడిని అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణిస్తారు. శనీశ్వరుడు ఒక రాశిలో రెండున్నర సంవత్సరాలు ఉంటాడు. శనీశ్వరుడు అత్యంత నెమ్మదిగా కదిలే గ్రహం. ప్రస్తుతం శనీశ్వరుడు తన సొంత రాశి అయిన కుంభ రాశిలో సంచరిస్తున్నాడు. వేదం జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మార్చి 29 చాలా ముఖ్యమైన రోజు కానుంది. ఈ రోజున, శని దేవుడి రాశిని మార్చుకోనున్నాడు.

**శనీశ్వరుడు మీన రాశిలోకి అడుగు**

మార్చి 29వ తేదీన శనీశ్వరుడు తన రాశిని మార్చుకుని కుంభ రాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశించనున్నాడు. ఈ మీన రాశి దేవ గురువు బృహస్పతి అధిపతి. శనీశ్వరుడు మొత్తం నాలుగు పాదాలతో నడుస్తాడు. బంగారం, వెండి, రాగి, ఇనుము పాదాల లో నడుస్తాడు.మీన రాశిలో శనీశ్వరుడు ప్రవేశించడంతో.. ఈ మూడు రాశుల్లో ఆయన వెండి పాదంతో నడుస్తాడు. శనీశ్వరుడు వెండి పాదాలతో నడిస్తే ఈ రాశుల వ్యక్తుల విధి మారుతుంది. వీరు తమ వృత్తి,వ్యాపారంలో భారీ ప్రయోజనా లను పొందనున్నారు. 2025 సంవత్సరంలో శనీశ్వరుడు వెండి పాదంతో సంచరించే రాశులను గురించి తెలుసుకుందాం.వృషభ రాశి వృషభ రాశి వారికి శని వెండి పాదంతో సంచారం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ సమయంలో వృషభ రాశి వారికి ఆర్థిక ప్రయోజనాలు పొందనున్నారు. ఎప్పటి నుంచో తిరిగి రాణి డబ్బును తిరిగి పొందనున్నారు. ఆదాయంలో కూడా పెరుగుదల ఉండవచ్చు. పెట్టుబడి నుంచి లాభాలు పొందనున్నారు. ఉద్యోగస్తులు ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది. వ్యాపారంలో కూడా లాభం పొందే అవకాశం ఉంది.కన్య రాశి కన్య రాశి వారికి శని దేవుడు వెండి పాదాలతో నడవడం శుభప్రదం. ఈ కాలంలో కన్య రాశికి చెందిన వ్యక్తులు ఆర్థిక లాభం పొందే అవకాశం ఉంది. ఉద్యోగస్తులకు మంచి ఆదాయం లభిస్తుంది. జీతం పెరగవచ్చు. ప్రమోషన్ రావచ్చు వ్యాపారులు వ్యాపారంలో మంచి లాభాలను పొందవచ్చు. సమాజంలో గౌరవం లభించ వచ్చు. ఈ సమయంలో వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.మీన రాశి శనీశ్వరు డు కుంభ రాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో శనీశ్వరుడు వెండి పాదాలను ధరించి ఈ రాశిలోకి అడుగు పెట్టడం మీన రాశి వారికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో, మీన రాశి వారికి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వీరు ఉద్యోగంలో పదోన్నతి , వ్యాపారంలో కొత్త అవకాశాలను పొందే అవకాశం ఉంది. ఈ సమయంలో మీన రాశి వారు డబ్బు ఆదా చేయడంలో విజయం సాధిస్తారు.

## నిమ్స్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య విపుణులు డాక్టర్ అమ్రేష్ కృతజ్ఞతలు తెలిపిన పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్



**నారాయణపేట జిల్లా :** ఉట్కూరు మండలం మండలంలోని మరియు డాక్టర్ గోపాల్ , వారి వైద్య బృందం నేతృత్వంలో డాక్టర్ల సంయుక్త సౌజన్య సహకా రముతో పూజారి అనిల్ కుమార్ 19 సంవ త్సరాల యువకుడికి గుండె మార్పిడి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతముగా చేయడం చాలా హర్షనీయం అభినందనీయం మూడు నెలల పైచిలుకు ఆ యువ కుడికి డాక్టర్లు వారి పర్యవేక్షణలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి కంటికి రెప్పలా కాపాడి మార్చి 8వ తేదీన గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయ వంతముగా చేసి పునర్జన్మ ప్రసాదించి చరిత్ర సృష్టిం చిన డాక్టర్లకు కృతజ్ఞతలు . గుండె వ్యాధితో బాధపడుతున్న అనిల్ కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమించడం గమనించి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్న సమయంలో వారికి నేను మనోధైర్యాన్ని కల్పించి అనిల్ కుమార్ ను నిమ్స్ ఆసుపత్రిలో డిసెంబర్ మూడో తేదీన అడ్మిట్ చేయించడం జరిగినది . 35 లక్షలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ వో సి గౌరవ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారి నుండి తీసుకొని గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయించడం జరిగినది . మన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారు కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందించారు వారికి మరి ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా పూర్తిగా ఆర్థిక సాయం లభించడం అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. గుండె మార్పిడి విజయవంతమై నేడు ఆరోగ్యంగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతున్న శుభ సందర్భంగా నా జీవితానికి సంతృప్తి కలిగించిన రోజు ఏదైనా ఉందంటే అది ఇదే రోజు. మరి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసినప్పుడు మరీ మరీ నాకు సంతృప్తిని కలిగించింది

## బెట్టింగ్ యాప్స పై అప్రమత్తంగా ఉండాలి



**డోర్నకల్ :** ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, గేమ్స్లో యువత అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ సీఐ రాజేష్ అన్నారు. డోర్నకల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా కొందరు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ బారిన పడి పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకొని, అప్పుల పాలై, వ్యసనాలకు అలవాటు పడి ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలకు, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలినస్తున్నారన్నారు. యువకులు ఇలాంటి బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండి తమ ఆలోచన విధానాలను మార్చుకొని దూరంగా ఉండడమే మంచిదన్నారు. తల్లిదండ్రులు దూర ప్రాంతాల్లో ఉంటూ చదువుకుంటున్న వారి కుమారులకు డబ్బులను ఇష్టారీతిన పంపవద్దని, అలాగే బ్యాంకులకు సంబంధించిన డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్స్ ఇవ్వవద్దని వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. యువకులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుతూ ఉద్యోగాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సీఐ కోరారు.

## వైద్య ఆరోగ్యశాఖలో నేటి నుంచి బయోమెట్రిక్ హాజరు



**నిర్మల్ :**జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆదేశాల మేరకు జిల్లాలో రేపటి నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్యవేక్షిం చడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల బయోమెట్రిక్ మరమ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయలేదని తెలిపారు. వాటన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవసరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరును రేపటి నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) డిమాండ్**



**మద్దూరు, (మార్చి 26) :** మద్దూరు మండలం నందిపాడు, పల్లెర్ల గ్రామ శివార్లలో సోమవారం సాయంత్రం వడగండ్లతో కూడిన వర్షానికి నష్టపో యిన రైతాంగానికి నష్టపరి హారం చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం మద్దూరు మండల కమిటీ అధ్యక్షులు బండమీది రాములు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతు పొలాలను నందిపాడు, పల్లెర్ల గ్రామ శివార్లలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దూరు సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింలు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి నారాయణ మాట్లాడుతూ నందిపాడు పల్లెర్ల గ్రామాలలో దాదాపు 150 ఎకరాలలో వరి పంట వడగండ్లకు నష్టపోవడం జరిగిందన్నారు.రైతులు అనేక కష్టనష్టాలకోర్చి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తీసుకువచ్చి తమ పొలాలలో వరి, కీరదోస వేయడం జరిగింది. 15 రోజులు అయితే పంట చేతికి వస్తుంది అనుకునే సందర్భంలో వర్షంతో పాటు వడగండ్లు కురవడంతో రైతులు నష్టపోయారన్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి వారికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి నరసింహులు రైతు సంఘం మండల నాయకులు బోడు కిష్టప్ప, బి ఆంజనేయులు, నందిపాడు గ్రామ రైతులు గొల్ల గంగప్ప, డి మైపాల్ , రాజు, మద్దూరు గుండప్ప, మదరప్ప, మొగులమ్మ, పెద్ద చెన్నప్ప, పీర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘాఏర్పాటుచేయాలి



**సిద్ధిపేట :** కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారు, సిద్దిపేట ఏసిపి మరియు సిద్దిపేట వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఇన్స్పెక్టర్లతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి (2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, అడిగి తెలుసుకున్నారు ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాగంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాఈ సందర్భంగా కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూలి ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి, కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి, నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి, 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరింటెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల కొలతలు ఇచ్చిన విద్యార్థులు



**ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామ ంలో ప్రాథమిక పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న సమకూ రుస్తున్న ఏక రూప దుస్తుల కొలతలు ఈరోజు కొత్త పల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థుల కొలతలు తీసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ ఉపాధ్యాయులు నరసిం హారాజు, శ్వేత అదేవిధంగా దర్జీలు కుట్టే టైలర్స్ వెంకటేశ్వరమ్మ,భాగ్యమ్మ,కావేరి వీళ్లకు అప్పగించడం ,జరిగింది.ఈ కార్యక్రమం లో విలేజ్ బుక్ కీపర్ అశోక్ పాల్గొనడం జరిగినది.

## నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్:**–జిల్లా బుధవారం సాయంత్రం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగు పరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్. మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని మండలాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కొనసాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం ఎంపీ డివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్:**–పట్టణంలోని బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని జామా మసీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .ముస్లిం లు జరుపుకునే పండుగలలో అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ పంగడ అని నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకు టారు అని అన్నారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా ప్రజలంతా కులా మతాలకతీతంగా తమ పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లింగయ్య, సిఐ శివ శంకర్, తఖి చాంద్,అమీరోద్దిన్, దస్తగిరి చాంద్, తఖీ,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైనా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్

**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్యాతంపల్లి మరియు బాపనపల్లి గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ రైతు చట్టాలు, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి మరియు చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి 1987 చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ (%చీూూూూ%) ఏర్పాటు చేయబడింది అని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ మరియు సీనియర్ అడ్వకేట్ కలప్ప మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు తెలిపారు ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీ. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోవాగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందనిఅన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు మరియు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు అయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్స్) మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ మరియు సీనియర్ అడ్వకేట్ కలప్ప, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గోపాల్, పంచాయత్ సెక్రెటరీస్ బిందు,శ్వేతా గ్రామా ప్రజలు పాల్గొన్నారు.



# ఆకాశవాణిలో 37వ వార్షికోత్సవ వేడుకలు

**శ్రోతలను సన్మానించిన ఆకాశవాణి అధికారులు**



**భద్రాద్రి కొత్తగూడెం:** ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ఆవిర్భవించి 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు రేడియో స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో "శ్రోతలతో ఆత్మీయ సమ్మేళనం" ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి రేడియో వింటున్న శ్రోతలు కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గత 36 సంవత్సరాలుగా ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించి శ్రోతలను అలరిస్తున్న తీరును ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆకాశవాణి ఏర్పాటు నుండి రేడియో కార్యక్రమాలు వింటున్న శ్రోతలు వారి వారి అభిప్రాయాలు అనుభూతులను వేదిక మీద పంచుకున్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన శ్రోతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి కొలిపాక శంకరరావు, ఇంజనీర్ బాబు సింగ్, బొల్లవరపు ప్రసాద్, స్వామి, సిబ్బంది, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో బొమ్మనపల్లి విద్యార్థుల గళం



**/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో కదంబ కార్యక్రమాన్ని ఇచ్చి తమ ప్రతిభను చాటిచెప్పారు.
బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో తమ ప్రతిభను ప్రదర్శించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పాటలు గేయాలు సామెతలు కథలు ఇంగ్లీష్ రైమ్స్ పొడుపు కథలు నాటికల ప్రదర్శన ద్వారా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొమ్మనపల్లి చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులు ఈ అత్యుత్తమ ప్రతిభను ఆకాశవాణిలో ద్వారా చాటిచెప్పారు. ఐదో తరగతి విద్యార్థిని డి.ఊహ అద్భుతంగా యాంకరింగ్ చేసింది. పాఠశాల హెచ్ఎం ఎం.జ్యోతిరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కదంబ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులు పాల్గొని తమ గళాన్ని ఆకాశవాణి ద్వారా వినిపించారు. ఇదిలా ఉండగా హెచ్ఎం జ్యోతిరాణి కూడా భద్రాద్రి జిల్లాలో "బాలమేళా"పై ఆకాశవాణిలో సమీక్ష ప్రసంగం ఇచ్చారు.

# జర్నలిస్టుల సంక్షేమంపై కమిటీ వెయ్యాలి

**వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వండి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని ప్రస్తావన**



**/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక కమిటీ వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కొత్తగూడెంలో గత కొద్ది రోజులుగా జర్నలిస్టులు ఇంటి స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరుతూ స్థానిక గంగాబిషన్ ఏరియాలో నిరసన దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టులు చేస్తున్న దీక్షలను ఎమ్మెల్యే సాంబశివరావు దృష్టికి పోవడంతో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో ఆయన ప్రస్తావించి జర్నలిస్టుల సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం అమలు పై కమిటీ వెయ్యాలన్నారు. నిజమైన జర్నలిస్టు లకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరారు. పాత్రికేయులకు కుటుంబాలకు విద్య వైద్యం కల్పించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విచారణలో ఫేక్ జర్నలిస్టులు ఉంటే వారిని పక్కనపెట్టి అసలైన జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. స్థలాల కేటాయింపులో అడ్డంకులను ప్రభుత్వం తొలగించి సాధ్యమైనంత త్వరలో పరిష్కారానికి చొరవ చూపాలని అసెంబ్లీలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు. జర్నలిస్టుల సమస్యల గురించి అసెంబ్లీలో కూనంనేని ప్రస్తావించిన నేపథ్యంలో ఆయనకు కొత్తగూడెం జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్




**నారాయ ణపేట్ జిల్లా :** జిల్లా కేంద్రంలో ఏప్రిల్ లో 20.04.2025 నుంచి 26.04.2025 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధ వారం కలెక్టర్ సిక్తా పట్నా యక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎస్ సి కి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. అధికారులు అందరూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.పరీక్షలలో సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డి ఎస్ పి నల్లపు లింగయ్య ,జిల్లా విద్యాశాఖ టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ , డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, డి ఐ ఒ సుదర్శన్ రావు, పోస్ట్ ఆఫీస్ సూపర్ఇండెంట్ , డి పి ఓ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు కట్టించి ఇవ్వాలి

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**




**/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలంతో పాటు ఇల్లు కట్టించి ఇవ్వాలని సంఘ సేవకుడు అంబేద్కర్ వాది ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ స్థలాల తోపాటు ఇంటిని నిర్మించి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని స్థానిక గంగాబిషన్ బస్తి ప్రాంతంలో నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది. ఈ దీక్షలు బుధవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తోపాటు తదితరులు సందర్శించి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోరికను ప్రభుత్వం తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పథకాలను ప్రజా సమస్యలను తమ కలం ద్వారా పత్రికల్లో రాస్తూ సేవలందిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో గంగాబిషన్ ఏరియాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కొరకు స్థలము కేటాయించడం జరిగిందని కానీ ఆ స్థలాన్ని పంపిణీ చేయడంలో ఆలస్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను పంపిణీ చేయడంతో పాటు అందులో ఇంటి నిర్మాణాన్ని చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్ న్యాయమైనది...జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన న్యాయమైనదని సింగరేణి రిటైర్డ్ జీఎం ఎ.ఆనందరావు అన్నారు. కోడి కుయకముందే సమాజాన్ని మేల్కొలి ఎక్కడ ఏ సంఘటన జరిగిన తక్షణమే వార్త ప్రపంచానికి చాటిచెప్పే జర్నలిస్టులు దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలం కోసం ఎదురుచూస్తున్నారని వారి కోరికను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక వేత్త యువ నాయకులు బండి విజయ భాస్కర్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రతిపక్షంలో వున్నప్పుడు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎంఎఫ్ నిధులతో పట్టణంలో రోడ్డు మీదే రోడ్డు వేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ నిధులతో జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలకు మానవత్వంతో నగదు చెల్లించి కొనుగోలు చేసి ఇవ్వవొచ్చని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను తీర్చాలన్నారు. పర్యావరణ ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. మొక్కల రాజశేఖర్ గా నన్ను ప్రపంచానికి పరిచయం చేసిందే మీడియా సోదరులని అలాంటి మీడియా మిత్రులు తమ సమస్యల కోసం నిరసన చేపట్టడం ఎంతో బాధాకరమని అన్నారు. మీడియా వల్లే నాకు ప్రధాని మోడీతో మాట్లాడే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలిపారు.

# కాంట్రాక్టింగ్ వ్యవస్థకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటు వద్దు**

**ఔట్సోర్సింగ్ పేరుతో వసూళ్ల దందాలు**

**అన్యాయం అయిపోతున్న నిరుద్యోగ యువత**

**ప్రభుత్వమే నేరుగా రిక్రూట్మెంట్ నిర్వహించాలి**

**ఆర్పిఐ అత్తవాళ్లే పార్టీ జిల్లా అధ్యక్షులు కోట శివశంకర్**

**కేంద్ర మంత్రి రామదాస్ అత్తవాళ్లే కి వినతి పత్రం**



**భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ డైలీ వేజ్ కార్మికులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు క్యాటరింగ్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగారాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి తెలంగాణ ప్రభుత్వమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్పిఐ అత్తవాళ్లే పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట శివశంకర్ బుధవారం ఢిల్లీలోని కేంద్ర సామాజిక న్యాయం సాధికారికత శాఖ మంత్రి రామదాస్ అత్తవాళ్లే కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువకులు పేద ప్రజలు చదువుకున్న పేద విద్యార్థులు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సరైన ఉద్యోగ అవకా శాలు నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని కోట శివశ ంకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వ్యవస్థలలో ఔట్సోర్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నోటిఫికేషన్లు ఇవ్వడం వలన ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలు దందాలకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. చిన్న అటెండర్ ఉద్యోగం నుంచి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం వరకు స్కావెంజర్ స్లీపర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర ఉద్యోగాలకు కూడా మూడు నుంచి ఐదు లక్షల రూపాయల లంచం తీసుకొని ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని కలెక్టర్లు కూడా ఏమి చేయలేని పరిస్థితిని ఉందన్నారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్లకు మంత్రులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని ఆఖరికి ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను గత కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రులు బినామీలుగా ఉండి నడిపించడం జరిగిందని ఈ ఔట్సోర్సింగ్ వ్యవస్థని ప్రశ్నిస్తే మాపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని తప్పుడు రిపోర్టు కలెక్టర్లు జిల్లా అధికారులు నేషనల్ ఎస్సీ కమిషన్ కి నేషనల్ ఎస్టీ కమిషన్ కి పంపుతున్నారని చెప్పారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థలకు ప్రభుత్వం నుంచి ప్రతినెల జీతాలు మంజూరు చేసిన కమిషన్లకి కక్కుర్తి పడి నెలల తరబడి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే జీఎస్టీ ఈఎస్ఐ పిఎఫ్ సరియైన సమయంలో అవుట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలే ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోయినా ముందుగా ఔట్సోర్సింగ్ యాజమాన్యాల కార్మికుల ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల ఈఎస్ఐ పిఎఫ్ లు రెగ్యులర్గా కట్టాలని అలా కట్టకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఎవరైనా కాంట్రాక్ట్ కార్మికులు డైలీ వేజ్ కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఎవరైనా చనిపోతే కనీసం వారికి పిఎఫ్ కూడా పెన్షన్ కూడా వారి కుటుంబాలకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థ అంతా అంతం చేయాలంటే ఈ అవినీతి వ్యవస్థను రూపుమాపాలంటే కేంద్ర ప్రభుత్వమే నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కాంట్రాక్ట్ కార్మికులకు డైలీ వేజ్ కార్మికులకు క్యాటరింగ్ కార్మికులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో కేంద్రమంత్రి సామాజిక సాధికారికత శాఖ మంత్రి ఆర్.పి.ఐ పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాస్ అత్తవాళ్లేకి వినతి పత్రం అందించి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా కొత్తగూడెంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడానికి కొత్తగూడెంకి రావాలని ఆర్.పి.ఐ జిల్లా పార్టీ పార్టీ ఆఫీసు ఓపెన్ చేయడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఈ అంశాలపై చర్చించడానికి కొత్తగూడెం కేంద్రంగా అన్ని డిపార్ట్మెంట్ల ప్రిన్సిపల్ సెక్రటరీలతో మీటింగ్ నిర్వహించడానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. మంత్రి సమస్యలన్నీ విని కచ్చితంగా పరిష్కరిస్తానని కొత్తగూడెంకి వస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కోట శివ శంకర్ తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ 3 రోజుల జైలు శిక్ష, 2000/- జరిమానా

**సిద్ధిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 06, మందికి 8,000/- వేల రూపాయల జరిమానా**

**సిద్ధిపేట :** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్ధిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి కలసి ? 8,000/- వేల రూపాయల జరిమాన విధించారు ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు
మూడు రోజుల జైలు శిక్ష పడిన వారి వివరాలు 1 ఇట్ల దుర్గయ్య తండ్రి ఎల్లయ్య గ్రామం ఎన్సాన్ పల్లి, మండలం సిద్ధిపేట. 2 బోయిని రాజు తండ్రి మల్లయ్య నాసర్ పూర్ సిద్ధిపేట పట్టణం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వితౌట్ నెంబర్ ప్లేట్ మరియు లైసెన్స్ లో పట్టుబడ్డ వాహనదారులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్




**సిద్ధిపేట :** రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం ఎలా అవుతున్నాయి, మరియు ట్రాఫిక్ వైలేషన్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అవగాహన కల్పించారుఈ సందర్భ ంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. సిద్ధిపేట పట్టణంలో త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్, తదితర ట్రాఫిక్ వైలేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

# కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత




**సిద్ధిపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమా రునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియా మక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమి షనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారులి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారుడు సయ్యద్ సోహెల్ పాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు లు క్షేత్ర స్థాయిలో పర్యటన




**ములుగు :** ములుగు జిల్లా లోని రైతులు పి వి నర్సింహా రావు వెటర్నరీ యూనివర్సిటీ – మత్స పరిశోధన కేంద్రం మ రియు ములుగు జిల్లా మత్స శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వా యర్ లో చేపల పెంపకం గురించి యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్ క్షేత్ర పర్యటన లో గిరిజన మత్స కారులకు రైతులకు వివిధ రకాల పెంపకం గురించి అవగాహన కల్పించారు మిశ్రమ వ్యవసాయం కోళ్లు, గేదలతో చేపలు పెంపకం గురించి వివిధ రకాల రైతు ల వ్యవసాయం క్షేత్రం లోని చెరువులు గురించి వివరించారు ఈ కార్యక్రమం లో సిద్దబోయిన సురేందర్, చేర్ప రవీందర్, చర్ప చంద్ర శేకర్, వజ్జ నరేందర్, యాళం విక్రమ్,పాయం నవీన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత అధికారులకు భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత

**నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కి బిఐఎస్ బ్రోచర్ అందజేత**

**బిఐఎస్ ఆర్గనైజర్: ఎన్. ప్రవీణ**



**షాద్ నగర్ మార్చ్,26** :ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధి కారులకు బి ఐ ఎస్ ఆర్గనైజర్ శ్రీమతి ప్రవీణ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు, వాహనాలు, పరికరాలు పనిముట్లు, తినుబండారాలు, ఆహార ఉత్పత్తులు, వంట నూనెలు ఆభరణాలు, వస్త్రములు, మందులు, ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ, గ్యారెంటీ మొదలగు అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండలి ఆర్గనైజర్ ప్రవీణ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన ఆలయం

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

**శబరిమల ప్రధాన తాంత్రి కంతారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న**



**షాద్ నగర్ మార్చ్26:** స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో నూతనంగా పున ప్రారంభించిన మహిమా న్విత్వం గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యం ప్రారంభోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేరళ శబరిమల ప్రధాన తాంత్రి కంతారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. బుధవారం అంగరంగ వైభవంగా నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి యాదవా చారి, ఈట గణేష్, జిల్లెల్ల వెంకట్రెడ్డి, శ్రవణ్ పట్వారి, బాతుక లక్ష్మయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజన్న వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శబరిమల ప్రధాన తాంత్రి కంతారు రాజీవారు ఆశీస్సులను మాజీ ఎమ్మెల్యే అంజన్న అందుకున్నారు. అయ్యప్ప భక్త సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు ఇది ఒక వరమని ఆయన తెలిపారు.

# నందిగామ అయ్యప్ప స్వామీ దేవాలయాన్ని దర్శించుకున్న

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**




**షాద్ నగర్ మార్చ్ 26:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్బంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామీ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని స్వామీ వారిని కోరుకోవడం జరిగింది.నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంతారు రాజు వారు తంత్రి రావడం భక్తులకు ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, మల్ చలం మురళి,చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు,బాల్ రెడ్డి, చెట్ల వెంకటేష్,బోయ అశోక్,రంగన్న గౌడ్, అనిల్ గౌడ్ స్వామీ, శ్రీనివాస్ చారి,శ్రీరామ్ రెడ్డి, బంటారం వెంకటేష్ గౌడ్,సుమన్ గౌడ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

# నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి




**పినపాక** :తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా లో జనవరి లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి సాలేంద్ర ప్రీతమ్ యాదవ్ 6వ తరగతి కి నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగిందని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు విద్యార్థిని పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించారని విద్యార్థి మరింత గా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని సత్కరించారు. విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి , బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సింగరేణి బిసి ఉద్యోగుల సంఘం లైజన్ ఆఫీసర్ గా పెద్దమల్ల వీరభద్రరావు నియామకం పట్ల బీసీ ఉద్యోగులు హర్షం





**మణుగూరు** :మణుగూరు ఏరియా సింగరేణి బి సి ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్గా నియమితులైన కొండాపురం గని ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్ర రావు గారిని ఘనంగా సత్కరించిన ఏరియా సింగరేణి బీసీ ఉద్యోగులు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా బీసీ ఉద్యోగుల సంఘం లైజన్ ఆఫీసర్ గా నియమితులైన కొండాపురం ప్రాజెక్ట్ అధికారి పెద్ద మల్ల వీరభద్రరావుని ఏరియా బీసీ ఉద్యోగులు పీవీ కాలనీ ఇల్లందు క్లబ్ లో పుష్పగుచ్చం ,శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పదకొండు ఏరియా లలో లైజన్ ఆఫీసర్ ల నియామకం చేపట్టడం శు భసూచకం అని రాబోయే రోజులలో బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రోస్టర్ సైకిల్ ప్రకారం న్యాయము జరుగుతుందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏరియా బిసి సంఘం లైసన్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వీరభద్రరావుకి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత వీరభద్ర రావు మాట్లాడుతూ... బీసీ లు ఐక్యతగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి తోటి బీసీ ఉద్యోగికి సహాయం చేయాలని అవసరమైనచో లైజన్ ఆఫీసర్ కి తెలియపరచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. మణుగూరు ఏరియా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బీసీ సంఘం ఏరియా అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ , మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాస చారి ,పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ కె సురేష్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాసరావు,, బీసీ సంఘం నాయకులు కోడి కృష్ణమూర్తి, షేక్ అబ్దుల్ రవూఫ్, వల్లూరి వెంకటరత్నం, ఎండి షాబుద్దీన్, సాయిల సురేష్, సర్వర్ నబి,ఆవుల నాగరాజు, కృష్ణారావు, కోడిశ్రీనివాస్,నరేష్,వంశీ, సిస్టర్ పద్మావతి, ఎండి అమీనుద్దీన్, యాకుబ్ పాషా, బొడ్డు సంతోష్ చరణ్, రామకృష్ణ, శివకుమార్, జంపాల శ్రీనివాస్, జానకి ప్రసాద్,ఉపేందర్, ఇందూరి శంకర్, సేపూరి సుధాకర్, షేక్ మెహబూబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాకోరులకు కొమ్ము కాస్తున్న కార్పొరేషన్ అవినీతితో అన్యాక్రాంతం చేసిన భూమి

**భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న బిల్డర్స్**



**హనుమకొండ** :భూమి కాపాడాలని, భూమిలో ఇంటి నిర్మాణ అనుమతుల ఇవ్వరాదని గత మూడు సంవత్సరాలుగా వరంగల్ మహానగర కార్పొరేషన్ కు పలుమార్లు విన్నవించుకున్న సాయిని నరసింహయ్య.భూమిని కబ్జా చేయడానికి యత్నిస్తున్న నైసోన్, జెర్సోన్, బిల్డర్లు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వరంగల్ మున్సిపల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్, హన్మకొండ జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ లపై హై కోర్టులో రిట్ దాఖలు చేశారు. మున్సిపల్ అధికారులు, గత ప్రభుత్వ పాలకుల అవినీతి ముందు అన్ని పిర్యాదులు బుట్ట దాఖలు. హై కోర్టును లెక్కచేయని వైనంభూమి రక్షణ కొరకు పెట్టిన గోడను కూల్చివేసిన మున్సిపల్ అధికారులుభూమిని కాపాడుకోవడానికి ఆమరణ నిరహార దీక్షనే శరణ్యం అంటున్న సాయిని నరేందర్..ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, మీడియా ప్రగతిశీలవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారులోని జవాహార్ కాలనీలోని సర్వే నంబర్ 27 లో 2010 లో నేను సాయిని నరేందర్, సాయిని నరసింహాయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులం కలిసి 2310 చదరపు గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసినారు. అప్పటి నుండి అట్టి స్థలం వారి స్వాధీనంలోనే ఉంది. వీరి భూమికి దక్షిణాన తాల్లపెల్లి నోవా (రిటైర్డ్ ఎం ఆర్ ఓ) కు గల ఇంటి స్థలం నోవా పాలి వారితో కోర్టులో దావా నడుస్తుంది. అట్టి దావా 15 ఏండ్లుగా కోర్టులో నడిచి గత నెలలో తుది తీర్పు వచ్చింది. నోవా కోర్టు తీర్పు వచ్చే వరకు వారి భూమి మొత్తం భూ కబ్జాదారులచే అన్యాక్రాంతమైనది. నోవా ప్రక్కన ఉన్న భూమితో పాటు నరేందర్ భూమిని కూడా కబ్జా చేసినారు. ఇట్టి కబ్జాపై వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు, హన్మకొండ జిల్లా కలెక్టర్ కు 2022 నుండి 2025 వరకు సాయిని నరసింహయ్య పలుమార్లు పిర్యాదు చేసినాము. అధికారులు స్పందించకపోవడంతో భూ కబ్జాకోరుల నుండి వారి భూమి రక్షణ కోసం 2023 లో హై కోర్టును ఆశ్రయించడమైంది. ఆ హై కోర్టు రిట్ పిటిషన్ కు భూ కబ్జాకోరులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి లు కౌంటర్ కూడా దాఖలు చేసినారు. నేటికీ అట్టి రిట్ పిటిషన్ తెలంగాణ హై కోర్టులో పెండింగ్ లో ఉంది. బాధితులు పిర్యాదులు చేసిన ప్రతిసారి కమీషనర్ సహా ఆయా విభాగాల అధికారులు బదీలపై కొత్తగా వచ్చామని, మేము పరిశీలిస్తామని దాటవేస్తూ వచ్చినారు. ఎంతమంది కమీషనర్లు మారినా బాధితుల సమస్య జటిలమవుతుంది కానీ పరిష్కారమవడం లేదు.వారి భూమిలో ఎలాంటి ఇంటి నిర్మాణాల అనుమతులు ఇవ్వరాదని మొదట రెండు అనుమతులు ఇచ్చినప్పుడు వరంగల్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చినా ఫలితం లేదు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత కూడా మరో ఏడు (7) ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చినారు. వీరు అభ్యంతరం తెలియజేస్తున్నా కూడా ఇంటి పత్రాలను పరిశీలంచకుండా మీరు ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు ఎందుకు ఇస్తున్నారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించినా ఫలితం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ఎవరికైనా ఇంటి నిర్మాణ అనుమతులు ఇస్తామని మున్సిపల్ అధికారులు తెగబడిన సమాధానం ఇస్తున్నారు. ఈ విధంగా వారి స్థలాన్ని కబ్జా చేసి కొంతమేరకు ఇళ్ల నిర్మాణం చేయడమే కాకుండా వారి భూమిని రోడ్డు క్రింద చూపుతున్నారని, వారి భూమిలో రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని కూడా అట్టి రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని మార్చి 10 న మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేసినారు. వారు పిర్యాదు చేసిన తర్వాత కూడా భూమిలో అక్రమంగా సి సి రోడ్డు నిర్మాణం చేసినారు. వారి భూమిని రక్షించుకోవడానికి వేరే మార్గం లేక వారి భూమికి అడ్డంగా ప్రహారీ గోడ నిర్మించుకున్నారు. ప్రహారీ గోడ నిర్మాణం జరుగుతున్న సేపు భూ కబ్జాదారుల గ్యాంగ్ ఎన్నో బెదిరింపులు చేసారు. పోలీసులకు పిర్యాదు చేసి బెదిరించినారు. మున్సిపల్ అధికారులచే బెదిరింపులకు పాల్పడినారు. వారి భూమి రక్షణ కోసం పెట్టిన గోడను వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బుధవారం ఉదయం కూల్చివేసినారు. గత మూడు సంవత్సరాలుగా వారి భూమి రక్షణ కోసం, అక్రమ ఇంటి అనుమతులు రద్దు చేయాలని ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా స్పందించని వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు వారి భూమి రక్షణ కోసం గోడ నిర్మాణం చేసిన 24 గంటలలోనే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుర్మార్గంగా కూల్చివేసినారు. మున్సిపల్ అధికారులు ఒక వర్గం ఫిర్యాదులపై మౌనం తీరు, ఒక వర్గం ఫిర్యాదులపై స్పందన తీరు చూస్తుంటే వీరు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు అవగతమవుతుంది. వరంగల్ మహానగరంలో ఎన్నో అనుమతిలేని ఇండ్లు, బిల్డింగ్ లు ఉన్నాయి. అట్టి ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి ఇంటి పన్ను కూడా వసూలు చేస్తున్న అధికారులు భూమి రక్షణ కోసం మూడు ఫీట్ల ఎత్తు నిర్మించిన గోడను మాత్రం నిర్మాణ అనుమతి లేదని వెంటనే కూల్చివేసిననారు. భూ కబ్జాకోరుల నుండి, అవినీతి అధికారుల నుండి మా భూమిని రక్షించుకునే మార్గం కానరావడం లేదని మా భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని మా భూమిని రక్షించుకోవడానికి మాకు ఆమరణ నిరాహార దీక్ష తప్ప వేరే మార్గం కనపడడం లేదని సాయిని నరేందర్, నర్సింహయ్య లు తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె సి ఆర్ కన్నా ముందు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన నేను నేడు నా భూమిని భూ బకాసురుల నుండి రక్షించుకోవడానికి వరంగల్ మహానగర మున్సిపల్ ప్రధాన కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. మా న్యాయ పోరాటానికి ప్రజా సంఘాల వారు, సామాజిక ఉద్యమకారులు, ప్రగతిశీలవాదులు, న్యాయవాదులు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నాం

**-రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది**

**- ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు**



**పినపాక** :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తెలంగాణ జన సమితిని బలోపేతం చేస్తున్నామని, పూర్తిస్థాయిలో మండల కమిటీతోపాటు గ్రామ కమిటీని నియమిస్తున్నట్లుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో టీజేఎస్ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ మూడో తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ రాక్షసి రాక్షస పాలన అంతమైందని, మిత్రపక్షాలతో కలుపుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి రికార్డు సృష్టించిదన్నారు. నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు డబ్బులు కూడా జమ అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాలో గల రైతు ప్రాజెక్టుల గురించి వివరించామని తెలిపారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గం కరకగూడెంలో గల పులుసువంత ప్రాజెక్టు ను పూర్తిచేసి రైతులకు సాగునీటి సమస్య తీర్చాలని కోరినట్లుగా తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించాలని కోరారు. బలమైన మిత్రపక్షంగా ఉన్న తెలంగాణ జన సమితి మద్దతుతో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో రోజురోజుకు పార్టీ గ్రామాల్లో బలోపేతం అవుతుంది అని తెలిపారు. పార్టీ నిర్ణయానికి లోబడి పంచాయతీ ఎన్నికలకు సైతం సంసిద్ధవంవుతున్నట్లుగా తెలిపారు. టీజేఎస్ జిల్లా నాయకులు కొమరం కాంతారావు సారధ్యంలో మండల కమిటీలు సైతం ఏజెన్సీ ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో తెలంగాణ జన సమితి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి కృషిని కొనియాడారు.

# బెట్టింగ్ యాప్‌లు ఎలా పనిచేస్తాయో తెలిస్తే దిమ్మతిరిగి బొమ్మ కనిపించాల్సిందే

ప్రస్తుతం మనం చూస్తున్న క్రికెట్ మ్యాచ్‌లలో, బాల్ పడగానే అనేక బెట్టింగ్ యాప్‌లలో స్కోర్లు వెంట వెంటనే అప్‌డేట్ అవుతుంటాయి. అదే సమయంలో రేట్లు కూడా క్షణాల్లో మారడం చూస్తుంటాం. కానీ ఈ మొత్తం వ్యవస్థ గురించి అనేక మందికి ఎలా జరుగుతుందనేది తెలియదు. పలువురు దీనిని స్కాం అని కొట్టిపడేయగా, మరికొంత మంది మాత్రం సాధ్యమేనని చెబుతుండటం విశేషం. అయితే బెట్టింగ్ యాప్స్‌లలో స్కోర్ ఎలా అప్‌డేట్ అవుతుదనే విషయాలను ఇక్కడ తెలుసు కుందాం .స్కోరు అప్‌డేట్ ఎలా జరుగుతుంది?బెట్టింగ్ యాప్‌లు రియల్ టైమ్ డేటా ఫీడ్‌లను ఉపయోగిస్తాయి. అంటే, మ్యాచ్ సమయంలో ప్రతి బాల్, వికెట్, రన్ అయినా కూడా ఏ విధంగా జరిగితే ఆ సమాచారాన్ని వెంటనే అందుకుంటాయి. దీని సాధించేందుకు రెండు అంశాలు కీలకంగా ఉంటాయి.ఆధికారిక స్కోరింగ్ సంస్థలు: లేదా వంటి సంస్థలు




మ్యాచ్‌ను ట్రాక్ చేస్తాయి. ఇవి మ్యాచ్ సమయంలో డేటాను ప్రాసెస్ చేసి, అధికారిక రికార్డులను అందిస్తాయి.థర్డ్-పార్టీ డేటా ప్రొవైడర్లు: లేదా 365 వంటి సంస్థలు కూడా ఈ సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని, ప్రతి బాల్, రన్ లేదా వికెట్ గురించి డేటా సేకరిస్తాయి.ఈ డేటాను స్కోరర్లు డిజిటల్ సిస్టమ్‌లో నమోదు చేస్తారు. తర్వాత, ఈ సమాచారాన్ని శాటిలైట్ లేదా హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా సర్వర్లకు పంపిస్తారు. సర్వర్‌ల నుంచి ఈ డేటా 5 టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా బెట్టింగ్ యాప్‌లకు చేరుతుంది. అయితే ఇదంతా కూడా మిల్లీ సెకన్లలో జరిగి యాప్‌లలో అప్‌డేట్ అవుతుండటం విశేషం.మరి రేట్లు ఎలా క్షణాల్లో మారుతాయిప్రతి మ్యాచ్‌లో మార్కెట్ రేట్లు కూడా మారుతుంటాయి. ఉదాహరణకు, ఒక స్టార్ బ్యాట్స్‌మన్ ఔట్ అయితే, ఆ రేట్లు తక్షణమే మారిపోతాయి. ఇది ఎలా జరుగుతుందంటే, బెట్టింగ్ యాప్‌లు అందుకోసం ఆటోమేటెడ్ అల్గారిథమ్‌లను ఉపయోగిస్తాయి. ఈ అల్గారిథమ్‌లు ప్రతి బాల్, వికెట్, రన్‌లను విశ్లేషిస్తాయి. ఆటగాళ్ల పనితీరు, గత గణాంకాలు, వాతావరణం, పిచ్ కండిషన్స్ వంటి విషయాలను పరిగణలోకి తీసుకు ంటాయి .బెట్టింగ్ యూజర్ల పనితీరు (ఉదాహరణకు, యూజర్ ఎటువంటి బెట్టింగ్ లైన్స్ సెలెక్ట్ చేస్తున్నాడో) ఆధారంగా కూడా రేట్లు సర్దుబాటు చేస్తాయి. మరోవైపు మెషిన్ లెర్నింగ్ ఆధారంగా ఈ అల్గారిథమ్‌లు యూజర్‌లు చేస్తున్న బెట్టింగ్ ప్యాటర్న్‌లను కూడా అనలైజ్ చేస్తాయి. సరఫరా డిమాండ్ ఆధారంగా రేట్లు సర్దుబాటు చేయడం కూడా ఈ ప్రాసెస్‌లో భాగమేనని అంటున్నారు నిపుణులు.గ్రౌండ్‌లో బెట్టింగ్ యాప్ నిర్వాహకులు ఉంటారాబెట్టింగ్ యాప్‌లు సాధారణంగా విదేశాల నుంచి నిర్వహిస్తారు. వాటిలో చైనా, మాల్టా వంటి తదితర ప్రాంతాల్లో ఉండగా, అక్కడ చట్టాలు వీటికి అనుకూలంగా ఉంటాయి. అంటే, బెట్టింగ్ యాప్ నిర్వాహకులు గేమ్ గ్రౌండ్‌లో ఉండరని చెప్పవచ్చు. అయితే, గ్రౌండ్‌లో స్కోరర్లు, మ్యాచ్ అధికారులు మాత్రం ఉంటారు. వారు ఆధికారిక డేటా కోసమే పనిచేస్తారు. వారు బెట్టింగ్ సమాచారంతో సంబంధం లేకుండా, కేవలం స్కోరింగ్ డేటాను ప్రాసెస్ చేస్తారు. అయితే కొన్ని అక్రమ బెట్టింగ్ మాఫియాలు స్థానిక ఏజెంట్లను ఉపయోగించి ఈ సమాచారాన్ని సేకరించడాన్ని కొన్ని సందర్భాల్లో ఉపయోగించే అవకాశం ఉంది. 2025లో తెలంగాణ పోలీసులు ఈ విషయంపై హెచ్చరికలు కూడా జారీ చేశారు.

## నో అయ్యర్.. నో బట్లర్ అసలు హీరో వేరే



ఐపీఎల్ 2025 సీజన్ 18వ ఎడిషన్‌లో మరో హోరాహోరీ పోరు చూసే అవకాశం లభించింది. గుజరాత్ టైటాన్స్‌పై అలవోకగా గెలిచి తీరుతుందనుకున్న పంజాబ్ కింగ్స్.. చిట్టచివరి వరకు పోరాడాల్సొచ్చింది. ఓడిపోయినా టైటాన్స్ పోరాట పటిమ శభాష్ అనిపించుకుంది.మంగళవారం రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోర్ సాధించంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ చిట్టచివరి వరకూ పోరాడింది. విజయానికి 11 పరుగుల దూరంలో నిలిచింది. 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 232 పరుగులు చేయగలిగింది.పంజాబ్ కింగ్స్ కేప్టెన్ శ్రేయాస్ అయ్యార్.. శివాలెత్తి ఆడాడు. 42 బంతుల్లో తొమ్మిది భారీ సిక్సర్లు, అయిదు ఫోర్లతో 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య- 47, చివర్లో శశాంక్ సింగ్ 16 బంతుల్లో 44 పరుగులు.. ఆ జట్టు స్కోర్ బోర్డ్‌ను పరుగులు పెట్టించాయి. 243 వరకు తీసుకెళ్లగలిగాయి.చేయాల్సిన స్కోర్ కొండంత ఉన్నా లెక్క చేయలేదు గుజరాత్ టైటాన్స్. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్ భాగస్వామ్యానికి 5.5 ఓవర్లల్లోనే 61 పరుగులు కొట్టారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఈ దూకుడును కొనసాగించారు. జోస్ బట్లర్- 33 బంతుల్లో 54, షెర్ఫానె రూథర్‌ఫర్డ్- 28 బంతుల్లో 46 పరుగులతో పంజాబ్ కింగ్స్‌ను బెంబేలెత్తించారు.కీలక దశలో జోస్ బట్లర్ అవుట్ కావడం, ఆ తరువాత వచ్చిన బ్యాటర్లెవరూ కూడా దూకుడుగా ఆడుతున్న రూథర్‌ఫర్డ్‌కు సహకరించకపోవడం గుజరాత్ టైటాన్స్ పరాజయానికి కారణమైంది. చివరి ఓవర్ నాలుగో బంతికి రూథర్‌ఫర్డ్ మెరుపు ఇన్నింగ్‌కు తెరపడింది.గుజరాత్ బ్యాటర్లు ఇంత ధాటిగా బ్యాటింగ్ చేస్తోన్నప్పటికీ.. వాళ్లకు మూకుతాడు వేయగలిగాడు పంజాబ్ కింగ్స్ బౌలర్ విజయ్ కుమార్ వైశాఖ్. తన మూడు ఓవర్ల కోటాలో 28 పరుగులు మాత్రమే ఇవ్వగలిగాడు. 14 ఓవర్ల తరువాత బంతిని అందుకున్నాడీ కర్ణాటక బౌలర్.15, 17 ఓవర్లల్లో అతను ఇచ్చింది అయిదు చొప్పున పరుగులే. కీలకమైన 19వ ఓవర్‌లో 18 పరుగులు ఇచ్చుకున్నప్పటికీ- అప్పటికే మ్యాచ్ దాదాపుగా పంజాబ్ కింగ్స్ చేతికి వచ్చినట్టయింది. ఈ మూడు ఓవర్లల్లో గుజరాత్ బ్యాటర్లు రెండు ఫోర్లు, ఒక సిక్స్ మాత్రమే కొట్టగలిగారు.. అది కూడా అతని చివరి ఓవర్‌లో


## రూ.400లోపే అదిరిపోయే 4 ప్లాన్.. ఇక 150 రోజుల వరకూ రీఛార్జ్ భయం లేదు..

కస్టమర్ల సంఖ్య పెంచుకునేందుకు వరస రీఛార్జ్ ఆఫర్లను ప్రకటిస్తోంది ప్రభుత్వ టెలికాంసంస్థ బీఎస్ఎన్ఎల్. జియో, ఎయిర్‌టెల్, వీఐలకు ధీటుగా త్వరలోనే 5జీ నెట్‌వర్క్ ప్రారంభించబోతున్న తాజాగా కేవలం రూ.3ల కంటే తక్కువ ఖర్చుతో అదిరి పోయే ప్లాన్ తీసుకొచ్చింది. ప్రభుత్వ టెలికాం ఆపరేటర్ సరసమైన ధరలకే




రీఛార్జ్ ప్లాన్లు తీసుకొస్తూ ప్రైవేట్ టెలికాం కంపెనీలకు ఛాలెంజ్ విసురుతోంది. ఇప్పటికే 4జీ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి దేశంలోని వివిధ ప్రాంతాల్లో 60 వేలకు పైగా 4 మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. నెట్‌వర్క్‌ను దూకుడుగా అప్‌గ్రేడ్ చేస్తూ జూన్ 2025 నాటికి తన 5 సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న అంతకుముందే చౌక ధరకే రీఛార్జ్ ఆఫర్లను ప్రకటిస్తూ కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.

## ఈసారి ఉద్యోగుల శాలరీ ఎంత పెరగనుందంటే



8వ వేతన సంఘం జీతాల పెంపు గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఈసారి ఉద్యోగుల జీతాలలో 19 శాతం పెరుగుదల ఉంటుందని గోల్డ్‌మన్ సాచ్స్ రిపోర్ట్ అంచనా వేసింది. ఇది ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఒక మంచి సాయంగా నిలిస్తుందని నివేదిక తెలిపింది. ఈ అంచనాలు నిజం అయితే ఉద్యోగులతో పాటు ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.
65 లక్షలకు పైగా8వ వేతన సంఘం తాజా విశ్లేషణల ప్రకారం 2026 లేదా 2027లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతంలో రూ. 14,000 నుంచి రూ. 19,000 వరకు పెరుగుదల ఉన్నట్లు గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. ఇది ప్రస్తుతం వారి సగటు నెలవారీ జీతం కంటే 14% నుంచి 19% మధ్య పెరుగుదల ఉంటుందని తెలిపింది. ఈ పెరుగుదలతో 50 లక్షల కంటే ఎక్కువ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 65 లక్షలకు పైగా పెన్షనర్లకు లాభం చేకూరనుంది.8వ వేతన సంఘం గురించిప్రస్తుతం 8వ వేతన సంఘం బృందం ఏర్పడేందుకు 2025 ఏప్రిల్లో ప్రక్రియ మొదలవుతుంది. ఈ సంఘం 2026 లేదా 2027లో అమలుపై నిర్ణయం తీసుకోనుంది. 7వ వేతన సంఘం అమలు చేసినపుడు, జీతాలు, పెన్షన్ల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.02 లక్షల కోట్ల వ్యయాన్ని భరించింది. ఇప్పుడు 8వ వేతన సంఘం కోసం, మూడు విధాలుగా జీతాల పెంపు ఉంటుందని చర్చలు జరుగుతున్నాయి.

# ఎంత పని చేశావు అయ్యర్.. ధోనీ, కోహ్లీలను ఇంతలా తిట్టిస్తావా

నిజమే.. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టు ప్రయోజనాల కోసమే ఆడాడు. ఓవైపు యువ క్రికెటర్ శశాంక్ బౌండరీలు బాదుతుండడంతో స్ట్రైక్ అతడికే ఇచ్చాడు. తను 97 పరుగుల వద్ద ఉన్నా సెంచరీ చేయాలనే ఆత్రుత కనబరచలేదు. వీలైనన్ని పరుగులు స్కోరు బోర్డు మీద చేర్చాలనే ప్రయత్నించాడు. శశాంక్ చేసిన పరుగులే పంజాబ్‌కు విజయాన్ని అందించాయి.



ఎందుకంటే ఆ మ్యాచ్‌లో గుజరాత్‌పై పంజాబ్ 11 పరుగుల తేడాతోనే విజయం సాధించింది. వ్యక్తిగత రికార్డుల కోసం శ్రేయస్ ప్రయత్నించకపోవడాన్ని అందరూ ఎంతగానో ప్రశంసిస్తున్నారు. శ్రేయస్ నిస్వార్థంగా ఆడాడని పొగుడుతున్నారు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ మహేంద్ర సింగ్ ధోనీ గతంలో చేసిన ఘటనలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. గతంలో జరిగిన ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో చివరి ఓవర్లో కోహ్లీ 96 పరుగులతో ఆడుతున్నాడు. ఆ సమయంలో మరో బ్యాటర్ మార్కస్ స్టోయినిస్ బంతిని కొట్టి రెండు పరుగులు చేయడానికి ప్రయత్నించాడు. అయితే కోహ్లీ సింగిల్ మాత్రమే చేసి స్ట్రయిక్ తీసుకున్నాడు. అప్పుడు తన సెంచరీ చేయడానికే ప్రయత్నించాడు. అలాగే మరో ఐపీఎల్ మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ 49 పరుగులతో ఆడుతున్నాడు. ఆ సమయంలో బౌల్ట్ వేసిన బంతిని ధోనీ ఆడాడు. బాల్ కీపర్ చేతికి వెళ్లింది. ఆ సమయంలో నాన్ స్ట్రైక్‌లో ఉన్న రాయుడు పరిగెత్తుకుంటూ వచ్చేశాడు. ధోనీ మాత్రం క్రీజ్ దాటలేదు. దీంతో ఆ మ్యాచ్‌లో రాయుడు రనౌట్ అయిపోయాడు. ఆ రెండు వీడియోలను అభిమానులు తాజాగా షేర్ చేస్తూ.. వీళ్లను చూసి శ్రేయస్ అయ్యర్ చేస్తున్నారు.

## టాస్ గెలిచిన కోల్‌కతా.. ఫస్ట్ బ్యాటింగ్ ఎవరిదంటే




ఐపీఎల్‌లో మరో ఆసక్తికర మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. తమ తమ తొలి మ్యాచ్‌ల్లో ఓడిపోయిన రెండు జట్లు గెలుపు రుచి కోసం తహతహలాడుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో అండర్ డాగ్స్‌గా బరిలోకి దిగుతున్న రాజస్తాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ మరికాసేపట్లో ప్రారంభం కాబోతోంది. గౌహతిలో ఈ మ్యాచ్ జరగబోతోంది. సంజూ శాంసన్ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడంతో రియాన్ పరాగ్ రాజస్తాన్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. సీనియర్ ఆటగాడు అజింక్య రహానే కోల్‌కతాకు కెప్టెన్సీ చేస్తున్నాడు. తాజా మ్యాచ్‌లో టాస్ గెలిచిన కేకేఆర్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాజస్తాన్ మొదటి బ్యాటింగ్ చేయబోతోంది.తుది జట్లు:రాజస్తాన్ రాయల్స్: సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, నితీష్ రాణా, ధ్రువ్ జురెల్, షిమ్రన్ హిట్‌మేయర్, శుభమ్ దూబె, జోఫ్రా ఆర్చర్, తీక్షణ, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మకోల్‌కతా నైట్ రైడర్స్: డికాక్, మొయిన్ అలీ, అజింక్య రహానే, వెంకటేష్ అయ్యర్, రఘువంశీ, రింకూ సింగ్, ఆండ్రూ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, జాన్సన్, వైభవ్ అరోరా

## వెబ్‌సిరీస్‌లో అనుష్క భర్త.. అచ్చం కోహ్లీని పోలి ఉన్న ఈ నటుడిని చూడండి..



సాధారణంగా మనిషిని పోలిన మనుషులు ఈ భూమి మీద ఏడుగురు ఉంటారని అంటుంటారు. సామాన్యుల సంగతి పక్కన పెడితే.. సెలబ్రిటీలను పోలిన సాధారణ వ్యక్తులు అప్పుడప్పుడు అందర్నీ ఆశ్చర్య పరుస్తుంటారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పోలిన ఓ వ్యక్తి అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ సమయంలో అక్కడకు వచ్చాడు. టీమిండియా జెర్సీలో అక్కడకు వచ్చి సందడి చేశాడు. అలాగే కోహ్లీని పోలీ ఉండే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కార్తీక్ శర్మ కూడా పాపులారిటీ సంపాదించుకున్నాడు. కోహ్లీని పోలిన వ్యక్తులు భారత్‌లోనే కాదు.. విదేశాల్లో కూడా ఉన్నారు తుర్కియేకు చెందిన నటుడు కావిట్ సెటెన్ గునెర్ అచ్చం కోహ్లీని పోలి ఉన్నాడు.

## స్టార్టప్ ర్యాంకింగ్‌లో ఇండియా ఎక్కడ..దేశంలో ఈ నగరమే టాప్

ప్రపంచ స్టార్టప్ ఎకోసిస్టమ్ గురించి తాజాగా స్టార్టప్ డేటాబేస్ సంస్థ ట్రాక్స్న్ ఓ నివేదికను ప్రకటించింది. ఈ నివేదికలో అమెరికా, యూకేల తర్వాత భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2025 మొదటి త్రైమాసికంలో భారతదేశం 2.5 బిలియన్ డాలర్ల నిధులను (రూ.2, 14,15,17, 50,000) సమకూర్చుకుంది. ఈ క్రమం




లోనే తన వృద్ధిని పెంచుకుని మూడో ప్లేస్ చేరుకుంది. ఇదే సమయంలో దేశంలో పలు కీలక మార్పులు కూడా వచ్చాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు.ఇదే టాప్ సిటీదేశంలోని ఇతర నగరాలను అధిగమించి ఈ త్రైమాసికంలో సమీక రించిన నిధుల పరంగా ఢిల్లీ మొదటి స్థానం సాధించింది. బెంగళూరు, ఒప్పందాల పరంగా అధికంగా నమోదయినా, ఢిల్లీ మాత్రం (ప్రారంభ ప్రజాస్వామ్య ఇష్యూలు) ద్వారా అధిక నిధులను సమీకరించింది.

## భారీ నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు



గత వారం వరుసగా ఆరు రోజుల పాటు భారీ ఎత్తున పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాల బాటన పయనించాయి. నిన్న నిఫ్టీ 10 పాయింట్లు, సెన్సెక్స్ 32 పాయింట్ల లాభంతో గట్టెక్కగా, ఇవాళ బుల్ దెబ్బకు బేర్ మాన్నాయి. ఇవాళ నిఫ్టీ 181 పాయింట్లు కోల్పోగా, పోయింది.

## ఐపీఎల్ లో 12 ఏళ్లుగా ఇది 'గేల్ మార్క్'.. దీనిని బద్దలు కొట్టేవారున్నారా



గత సీజన్ లో జట్టుపరంగా 287 పరుగుల అత్యధిక స్కోరు.. దీనిని ఈ ఏడాది తొలి మ్యాచ్ లోనే బద్దలు కొట్టినంత పని చేసింది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు. కానీ, రెండు పరుగుల దూరంలో ఆగిపోయింది. ఇదే కాదు.. ఈ ఏడాది సన్ రైజర్స్ 300 పరుగులు సాధిస్తుందనే అందరూ భావిస్తున్నారు. అయితే, జట్టుగా సన్ రైజర్స్ రికార్డు ఓకే.. మరి ఐపీఎల్ లో వ్యక్తిగత అత్యధిక స్కోరు ఎవరిదో తెలుసా?బహుశా ఎప్పుడో 12 ఏళ్ల కిందట నమోదైంది కాబట్టి అందరూ మర్చిపోయి ఉంటారు.. ఆ ఆటగాడు ఐదారేళ్లుగా ఐపీఎల్ ఆడడం లేదు కాబట్టి ఎవరూ పట్టించుకుని ఉండరు. కానీ, అతడి రికార్డు మాత్రం ఇప్పటికీ ఎవరికీ సాధ్యం కాదని మాత్రం చెబుతున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే రికార్డుల జాతర. అలాంటి లీగ్ లో బ్రేక్ చేసేందుకు అవకాశం లేని రికార్డులు కొన్ని ఉన్నాయి. వాటిలో వెస్టిండీస్ విధ్వంసక వీరుడు క్రిస్ గేల్ నమోదు చేసిన 175 నాటౌట్ రికార్డు.2013లో పుణె వారియర్స్ అని ఒక జట్టు ఉండేది. వాస్తవానికి ఇది చెన్నై సూపర్ కింగ్స్. కొన్నికారణాల వల్ల నిషేధం పడడంతో రెండేళ్లు పుణె పేరిట ఆడింది. 2013లో ఇలానే బరిలో దిగి గేల్ చేతిలో బలైంది. అన్నట్లు పుణె జట్టుకూ మహేంద్ర సింగ్ ధోనీనే కెప్టెన్.2013 సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున బరిలో దిగిన క్రిస్ గేల్ (175 నాటౌట్) తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 13 ఫోర్లు, 17 సిక్సర్లు ఉన్నాయి. స్ట్రయిక్ రేట్ 265.15. కాగా, గేల్ రికార్డు 12 ఏళ్లయినా బద్దలవుతుందని చెప్పలేకున్నారు. అప్పటినుంచి కొన్ని పదుల సెంచరీలు నమోదైనా గేల్ ను మాత్రం అందుకోలేకపోయారు.అయితే, ఈ సీజన్ లోనూ గేల్ రికార్డు భద్రమే అని అనిపిస్తుంది. కారణం.. అప్పటికీ, ఇప్పటికీ వికెట్లు, బ్యాటింగ్ తీరు మారడమే. కానీ, ఇన్నింగ్స్ ఆసాంతం ఆడే వారు తక్కువ. అభిషేక్ శర్మ వంటి కుర్రాళ్లే కాదు రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నా మహా అయితే 150 కొట్టగలరేమో? కానీ, 175 వరకు రావడం అంటే కష్టమే..? అలాగని అసాధ్యం అని చెప్పలేం.

## క్రికెట్ పేరు మార్చేయండి.. ఐపీఎల్‌పై రబాడ సంచలన వ్యాఖ్యలు



క్రికెట్ అంటే బ్యాట్‌కు బంతికి మధ్య సమతూకం ఉండాల్సిందే. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్.. రెండూ పోటాపోటాగా సాగితేనే చూసే ఆడియెన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ అందుతుంది. కానీ టీ20 ఫార్మాట్ వచ్చినప్పటి నుంచి వైట్ బాల్ క్రికెట్ బ్యాట్స్‌మెన్ గేమ్‌గా మారిపోయింది. ఐపీఎల్‌లో కూడా చాలా పిచ్‌లను బ్యాటింగ్ ఫ్రెండ్లీగా తయారు చేస్తుండటంతో 250 ప్లస్ స్కోర్లు కూడా ఈజీగా నమోదవుతున్నాయి. ఈ విషయంపై గుజరాత్ టైటాన్స్ పేసర్ కగిసో రబాడ తాజాగా రియాక్ట్ అయ్యాడు. అసలు దీన్ని క్రికెట్ అంటారా.. అంటూ అతడు ఐపీఎల్ నిర్వాహకులపై సీరియస్ అయ్యాడు. అతడు ఇంకా ఏమన్నా డంటే..సమతూకం తప్పనిసరిఈ ఐపీఎల్ ఎడిషన్‌లో పిచ్‌లు చాలా ఫ్లాట్‌గా మారిపోతున్నాయని వాపోయాడు రబాడ. ప్రతి మ్యాచ్‌లో ఇదే పరిస్థితిని చూస్తున్నామని తెలిపాడు.

# గోపీచంద్ ఆఫర్ రిజెక్ట్ చేసిన బాలయ్య



తెలుగు దర్శకులు హిందీ సినిమాలను డైరెక్ట్ చేయడం కొత్తేమీ కాదు. అయితే ఈ తరంలో చాలామంది యువ దర్శకులు తెలుగులో తాము డైరెక్ట్ చేసిన చిత్రాలనే హిందీలోనూ రీమేక్ చేస్తున్నారు. కానీ సందీప్ రెడ్డి వంగా సంకల్ప్ రెడ్డి క్రిష్ వంటి వారు డైరెక్ట్ హిందీ చిత్రాలను తీసిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పటికే టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోపీచంద్ మలినే మొదటిసారి బాలీవుడ్ బాట పట్టాడు. సన్నీ డియోల్ హీరోగా అతను తెరకెక్కించిన 'జాట్' మూవీ ఏప్రిల్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఇది గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేసిన తెలుగు సినిమాకు రీ-మేక్ అనే వార్తలు ఆ మధ్య వచ్చాయి కానీ అలాంటిదేమీ లేదని, ఇది డైరెక్ట్ హిందీ మూవీ అని మేకర్స్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే ఇప్పటికే బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన గోపీచంద్ మలినేని... బాలకృష్ణను 'జాట్' తెలుగు వర్షన్ లో నటించాల్సింది కోరారట. బాలకృష్ణ అంగీకరిస్తే... హిందీలో సన్నీ డియోల్ తోనూ, తెలుగులో బాలకృష్ణ తోనూ ఆ పాత్ర చేయించాలనుకున్నాడట. అయితే ఇప్పటికే 'అఖండ -2' చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన బాలకృష్ణ గోపీచంద్ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. గోపీచంద్ ప్రపోజల్ నచ్చి 'జాట్' ను నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ప్రొడ్యూసర్స్ తమ వైపు నుండి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. కానీ ఎప్పుడైతే బాలకృష్ణ నో చెప్పారో అప్పుడే... ఈ సినిమాను హిందీలో మాత్రమే తీసి తెలుగులో డబ్ చేయాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చేశారు. ఆ రకంగా ఏప్రిల్ 10న 'జాట్' సినిమాను హిందీతో పాటు తెలుగు, ఇతర ప్రధాన భాషల్లో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. అయితే... 'జాట్' మూవీ ట్రైలర్ ను చూసిన నెటిజన్స్... ఇదేదో బాలకృష్ణ సినిమాలోని కోర్ పాయింట్ ను తీసుకుని తెరకెక్కించినట్టుందని కామెంట్ చేస్తున్నారు.

## కనులే చెబితే, మనసే వినదా అంటున్న చాందినీ చౌదరి




విక్రాంత్ చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ మూవీని మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు షేక్ దావూద్ జి స్క్రీన్ ప్లే అందించారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతోంది. తాజాగా ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ను మేకర్స్ ప్రారంభించారు. అందులో భాగంగా బుధవారం 'నాలో ఏదో...' అనే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు శ్రీజో సాహిత్యం సమకూర్చారు. దీనిని దినకర్ కల్వల, అదితి భావరాజు పాడారు. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా విడుదల చేసిన 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీ టీజర్ కు మంచి స్పందన లభించిందని, ఈ పాటకు కూడా శ్రోతలను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందని శ్రీధర్ రెడ్డి చెబుతున్నారు.

## మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ వచ్చేసింది



సంగీత్ శోభన్ నార్నే నితిన్ రామ్ నితిన్ హీరోలుగా నటించిన 'మ్యాడ్ స్క్వేర్' మూవీ ట్రైలర్ కాస్తంత దోబూచులాట తర్వాత ఎట్టకేలకు బుధవారం విడుదలైంది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్ ను రిలీజ్ చేశారు. టీజర్ తో పోల్చితే... ఆ స్థాయిలో పంచ్ డైలాగ్స్ లేకపోయినా... ఈ ట్రైలర్ నూ ఫన్ జనరేట్ అయ్యేలా మేకర్స్ రూపొందించారు. ముందు నుండి నిర్మాత నాగవంశీ చెబుతున్నట్టుగానే ఈ సినిమాలో కథేమీ పెద్దగా ఉన్నట్టు అనిపించడం లేదు. అయితే ఏదో ఓ అంశాన్ని మాత్రం హైడ్ చేసినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. మ్యాడ్ స్క్వేర్ మూవీకి భీమ్స్ సిసిరోలియో స్వరాలు అందిస్తే... తమన్ నేపథ్య సంగీతం సమకూర్చాడు. విడుదలైన కొద్ది సమయంలోనే 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. ఈ చిత్రం మార్చి 28న జనం ముందుకు వస్తోంది.

# శంకర్ వరప్రసాద్ గా మెగాస్టార్




మెగాస్టార్ చిరంజీవి యువ దర్శకుడు అనిల్ రావిపూడి సినిమాకు సంబంధించిన అప్ డేట్ ఒకటి వచ్చింది. స్వయంగా ఆ సినిమా దర్శకుడు అనిల్ రావిపూడి విప్పీ విప్పనట్టుగా, చెప్పీ చెప్పనట్టుగా ఓ అప్ డేట్ ను ఎక్స్ వేదికగా వెల్లడించాడు. చిరంజీవితో తాను తెరకెక్కించబోతున్న సినిమాలోని 'శంకర్ వర ప్రసాద్' పాత్రను చిరంజీవిగారికి పరిచయం చేశానని, ఆయన దానిని ఎంతో ప్రేమిస్తూ ఎంజాయ్ చేశారని అనిల్ పేర్కొన్నాడు. ఇంకెందుకు లేటు... వెంటనే సెట్స్ కి వెళ్ళిపోదాం అని చిరంజీవి సలహా ఇచ్చినట్టుగా అనిల్ తెలిపాడు. నిజానికి చిరంజీవి అసలు పేరు శివశంకర వర ప్రసాద్. అయితే ఇంట్లో వాళ్ళు ముద్దుగా ఆయన్ని శంకరం బాబు అనిపిలుస్తుంటారు. సో... ఓ రకంగా చిరంజీవి ఒరిజినల్ పేరునే ఇందులోని ఆయన పాత్రకు అనిల్ రావిపూడి పెట్టేశాడన్న మాట! ఈ సినిమా ఉగాది రోజున పూజా కార్యక్రమాలను జరుపుకోబోతోందని ఇప్పటికే వార్తలు ఫిల్మ్ నగర్ లో హల్చల్ చేస్తున్నాయి. జూన్ నుండి రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించి, అక్టోబర్, నవంబర్ మాసాలకు గుమ్మడికాయ కొట్టేస్తారు. డిసెంబర్ లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కంప్లీట్ చేసి, సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అదే విషయాన్ని అనిల్ రావిపూడి సైతం ఈ ఎక్స్ పోస్ట్ లో తెలిపాడు. 'చిరు' నవ్వుల పండగ బొమ్మకు శ్రీకారం అని పేర్కొన్నాడు. ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ వే లో సాగే ఈ సినిమాను సంక్రాంతి పండగకు రిలీజ్ చేయబోతున్నామని చెప్పకనే చెప్పాడు అనిల్. రచయితగా పలు సక్సెస్ మూవీస్ చేసిన అనిల్ రావిపూడి 'పటాస్' చిత్రంతో దర్శకుడిగా మెగా ఫోన్ చేతిలోకి తీసుకున్నాడు.

# రౌడీ హీరో తగ్గాడా...



రౌడీ హీరో విజయ్ దేవరకొండ దూరం నుండి చూసిన వాళ్ళకు అతనిలో యాటిట్యూడ్ కనిపిస్తుంది. కానీ దగ్గరకు వెళితే అతని మంచి మనసు తెలుస్తుంది. ప్రత్యక్షంగానే కాదు పరోక్షంగానూ విజయ్ దేవరకొండ ఎంతోమందికి చేతనైన సాయం చేస్తుంటాడు. అయితే... 'అర్జున్ రెడ్డి' సినిమా టైమ్ లో ఆ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసి... అదే యాటిట్యూడ్ ను టీవీ ఛానెల్స్ ఇంటర్వ్యూలలో, ప్రెస్ మీట్స్ లో, పబ్లిక్ ఫంక్షన్స్ లో చూపించే సరికీ... అతనిపై కొందరికి ఓ రకమైన నెగెటివ్ ఒపీయన్ ఏర్పడిపోయింది. దానిని చెరిపేసే ప్రయత్నం విజయ్ దేవరకొండ ఎప్పుడూ ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదు. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు. 'లైగర్' ఘోర పరాజయం తర్వాత వచ్చిన 'ఖుషీ' 'ఫ్యామిలీ స్టార్' నిజానికి అంత బ్యాడ్ మూవీస్ ఏమీ కాదు. కానీ జనాలు వాటిని తిరస్కరించారు. 'ఫ్యామిలీ స్టార్' విడుదల కాగానే దిల్ రాజు లాంటి సీనియర్ నిర్మాత సైతం... 'విజయ్ దేవరకొండ మీద ఇంత నెగెటివిటీ ఉంద'ని తనకు తెలియదని ఆశ్చర్యపోయాడు. అయితే... మంచి మనసున్న విజయ్ దేవరకొండతో సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసే నిర్మాతలూ లేకపోలేదు. అందుకే దిల్ రాజు మరోసారి అతనితో మూవీ చేయబోతున్నట్టు ప్రకటించాడు. 'లైగర్' పరాజయం తర్వాత పూరి జగన్నాథ్ ను బయ్యర్లు ఉక్కిరి బిక్కిరి చేయడంతో... తన వంతు సాయంగా విజయ్ దేవరకొండ కొంత రెమ్యూనరేషన్ ను వాపస్ చేశాడు. 'లైగర్' తర్వాత మళ్ళీ ఇంతకాలానికి ఇప్పుడు విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' (%ఖఱఅస్త్రసశీవ%) ను పాన్ ఇండియా మూవీగా చేస్తున్నాడు. దీనిని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఇటీవల నాగవంశీ... ఈ సినిమాకు సంబంధించి విజయ్ తో జరిగిన అగ్రిమెంట్ గురించి చెప్పాడు. 'లైగర్' అప్పుడు రెమ్యూనరేషన్ కొంత తిరిగి ఇచ్చిన విజయ్... ఇప్పుడు 'కింగ్ డమ్'కు జస్ట్ టోకెన్ అమౌంట్ మాత్రమే అడ్వాన్స్ గా తీసుకున్నాడట. సినిమాను అనుకున్న విధంగా భారీగా తీయడానికి అతని నిర్ణయం ఉపయోగపడిందని నాగవంశీ చెప్పాడు. సినిమా విడుదలై, బడ్జెట్ పరంగా బ్రేకీవెన్ అయిన తర్వాత వచ్చే లాభాల నుండి తెలిపాడు.

## రూ. 50 కోట్ల పండగ




చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయాన్ని నమోదు చేసుకుంది 'కోర్ట్' మూవీ. ఇవాళ నంబర్ ఆఫ్ స్క్రీన్స్ లో సినిమాలను ప్రదర్శిస్తున్న నేపథ్యంలో యాభై, వంద రోజుల రన్ అనేది అసాధ్యమైపోయింది. భారీ బడ్జెట్ సినిమాలను సైతం ఓటీటీలో స్ట్రీమింగ్ మొదలు కాగానే థియేటర్లలో ఎత్తివేస్తున్నారు. ఈ ట్రెండ్ కు తగ్గట్టుగా 'కోర్ట్' మూవీ టీమ్ ఓ సరికొత్త సంప్రదాయానికి తెర లేపింది. ఈ సినిమా విడుదలైన పది రోజుల్లో వరల్డ్ వైడ్ రూ. 50 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఈ సందర్భంగా 'కోర్ట్' మూవీ మేకర్స్ సక్సెస్ సెలబ్రేషన్ ను నిర్వహించి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు జ్ఞాపికలను అందించారు. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్ కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ ను అభినందించారు.

## ప్రణతి బర్త్ డే.. ముద్దు పేరుతో ఎన్టీఆర్ ఎమోషనల్ పోస్ట్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ గతేడాది దేవర మూవీతో సంచలన విజయం తన ఖాతాలో వేసుకున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ. 500 కోట్ల వరకు వసూల్లు రాబట్టింది. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్, బిగ్గెస్ట్ హిట్ గా ఈ మూవీ నిలిచింది. దీనికి కొనసాగింపుగా దేవర్ పార్ట్-2పై దృష్టి పెట్టారు కొరటాల శివ. ఈ మూవీ ఈ ఏడాదే సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తన సతీమణి ప్రణతితో కలిసి జపాన్ లో ఎంజాయ్ చేస్తున్నారు. జపాన్ లో ఆయన దేవర్ ప్రొమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా జపాన్ వెర్షన్ మార్చి 28న అక్కడ భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. దీంతో తారక్ జపాన్ లో మూడు రోజులుగా ప్రమోషన్స్ చేస్తూ బిజీగా ఉన్నారు. ఇక ఆయన సతీమణి ప్రణతి పుట్టిన రోజు మార్చి 25 మంగళవారం జరిగింది. దీంతో ప్రణతి బర్త్ డేను ఎన్టీఆర్ దగ్గరుండి గ్రాండ్ గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఓ ఓ క్యూట్ ఫొటోను ఎన్టీఆర్.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. హ్యాపీ బర్త్ డే అమ్ము అంటూ రాసుకొచ్చారు. దీంతో తారకు ప్రణతిని ముద్దుగా అమ్ము అని పిలుస్తారని నెటిజెన్లు గుసగుసలాడుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. హ్యాపీ బర్త్ డే ప్రణతి.. లవ్లీ కపుల్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు

# ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ థాంక్స్.. భార్య ఆరోగ్యం గురించి సోనూసూద్ ట్వీట్



ప్రముఖ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ భార్య సోనాలి సూద్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రస్తుతం నాగ్‌పూర్ లోని ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా వేదికగా తన భార్య ఆరోగ్యం గురించి సోనూసూద్ స్పందించారు. ఈ మేరకు ఆ పోస్టులో.. తన భార్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం తన భార్య, మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కోలుకుంటున్నట్లు తెలిపారు. మీ ప్రేమకు కృతజ్ఞుడిని అని రాసుకొచ్చారు. ఆరో ఏట నుంచే ఆ జబ్బుతో బాధపడుతున్నా.. సీక్రెట్ రివీల్ చేసిన సీనియర్ హీరోయిన్

ఆరో ఏట నుంచే ఆ జబ్బుతో బాధపడుతున్నా.. సీక్రెట్ రివీల్ చేసిన సీనియర్ హీరోయిన్కాగా మహారాష్ట్రలోని ముంబై - నాగ్‌పూర్ సమృద్ధి హైవేపై సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కోల్‌కతా నుంచి వచ్చిన సోనాలీని ఆమె సోదరి సునీత, మేనల్లుడు సిద్దార్థ్ నాగ్‌పుర్ విమానాశ్రయం నుంచి తీసుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న కారు ఓ ట్రక్కును ఓవర్ టేక్ చేయబోయి వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోనాలి, ఆమె సోదరి కుమారుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమె సోదరి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వీరికి నాగ్‌పూర్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో వారి కారు పూర్తిగా దెబ్బతిన్నట్టు పోలీసులు వెల్లడించారు. కారులోని ఎయిర్‌బ్యాగులు తెరుచుకోవడంతో పెనుప్రమాదం తప్పిందని భావిస్తున్నారు. అయితే సోనూసూద్ మంచి మనసే అతని భార్యని ప్రమాదం నుంచి కాపాడిందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. కరోనా కష్ట కాలంలో ఎంతో మందికి సోనూసూద్ సాయం చేశారు. సూద్ చారిటీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటున్నారు. రీసెంట్ గానే తన సూద్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ సర్కారుకు నాలుగు అంబులెన్స్ లను అందించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com